# ప్రజాబలం

RNI No.TELTEL/2005/16755

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ | 18 సెప్టెంబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:92


# గాంధీ భవన్ లో

## తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు

**గాంధీ, నెహ్రూ, పటేల్ ల చిత్రపటాలకు నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పాల్గొన్న మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఏఐసీసీ ఓవర్సిస్ చైర్మన్ మోహిందీర్ సింగ్, సేవాదళ్ చైర్మన్ జితేందర్ తదితర నాయకులు. .**

**మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు.. మాట్లాడుతూ**



కాంగ్రెస్ నాయకులకు మొదటి నుంచి త్యాగం ఉంది. అనేక మంది కాంగ్రెస్ నాయకులు జైల్లోకి వెళ్లి స్వాతంత్ర్యాని తెచ్చారు.

సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ప్రధాని అయ్యే అవకాశం ఉన్న కూడా ఆర్థిక నిపుణులు మన్మోహన్ సింగ్ ని రెండు సార్లు ప్రధాని ని చేశారు..

రాష్ట్రంలో ఒక అద్భుతమైన ప్రజా పాలన జరుగుతుంది.

మహిళలకు ఉచిత బస్ నుంచి సన్న బియ్యం వరకు రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అద్భుతమైన పాలన చేస్తుంది.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి..

టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్

విలీన దినోత్సవాన్ని విమోచనం అని పటేల్ ను బీజేపీ అవమానిస్తోంది

బీజేపీ నేతల తీరుతో పటేల్ ఆత్మ క్షోభిస్తుంది

ఆపరేషన్ పోలో పేరిట పటేల్ హైదరాబాద్ ను దేశంలో విలీనం చేశారు

విలీనం నాటికి బీజేపీ పార్టీ పుట్టనే లేదు

దొడ్డి కొమరయ్య,షేక్ బంధిగి, కొమురం భీం, చాకలి ఐలమ్మ వారిని స్మరించుకోవాలిస్సిన అవసరం ఉంది





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**గాంధీ భవన్, తెలంగాణ విలీన దినోత్సవం.

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవ శుభాకాంక్షలు..

ఈ సందర్భంగా విలీనం కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ ప్రసిద్ధ నాయకులు రామనంద తీర్థ, జమాలపురం కేశవ రావ్, బూర్గుల రామకృష్ణ రావ్, పివి లాంటి వాలను స్మరించుకువడం మన సంప్రదయం

మరో వైపు నిజాం కు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చెందిన కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐయిలమ్మ, షేక్ బందగి లాంటి పోరాట యోధులను, కమ్యూనిస్టు యోధులను అందరిని పేరు పేరునా. స్మరించికోవాల్సిన బాధ్యత మనపైన ఉంది

తెలంగాణ విలీన దినోత్సవం లో బీజేపీ పాత్ర ఏంటి అసలు ఆ పార్టీ పుట్టినదే 80 లో... పుట్టింది..

స్వతంత్ర పోరాటం.. తెలంగాణ పోరాటం అంటే ఏమిటో కూడా ఆ పార్టీ కి తెలియదు..

ఇప్పుడు ఉన్నది పాత బీజేపీ కూడా కాదు.. ఇది 2014 నుంచి పుట్టిన మోడీ షా బీజేపీ..

వీళ్లకు చరిత్ర తెలియదు.. చరిత్ర ను తిరగరాసుడు తెలుసు..

వీళ్ళకి గాంధీ అంటే పడదు ఆయన ను హత్య చేసిన గాడ్సే దేవుడు..

మతం రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలి.. గద్దెను ఎక్కలి.. చరిత్ర అవసరం లేదు.. జనం అవసరం లేదు..

1948 లో అప్పటి నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉప ప్రధానిగా, హెూమ్ శాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో 4 రోజులలో హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేసుకున్నారు..

పటేల్ పేరుతో రాజకీయాలు చేద్దామని చూస్తున్న బీజేపీ ఆయన చేసిన విలీనాన్ని వక్రీకరించి విమోచనం అంటారు.. ఇది పటేల్ ను అవమానించినట్టు కాదా.. ఇది బీజేపీ అవకాశావద ద్వంద వైఖరికి నిదర్శనం కాదా....

అన్ని రాజ్యాంగ బద్ధ సంస్థ లను నిర్వీర్యం చేస్తున్నారు . మోడీ ఎన్నికల సంఘం ను లొంగదీసుకొని మూడోసారి గెలిచారనే ఆరోపణలు ఉన్నాయి.

%ాఅతీ% పేరుతో ఓట్ చోరీ చేస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోంది..

రాహుల్ గాంధీ ఓట్ చోరీ ఉద్యమాన్ని చేస్తుంటే బీజేపీకి గుండెలు అదురుతున్నాయి..

గాంధీ మీద బీజేపీకి ప్రేమ్ లేదు కానీ మహాత్ముని చంపిన గాడ్సే ను ప్రేమిస్తారు

బీజేపీ యువతకు ఏం సందేశం ఇస్తోంది?

ఉనికిని కాపాడటం కోసం బీజేపీ విమోచనం పేరిట డ్రామా

రాజకీయ లబ్ధి కోసం బీజేపీ విమోచనం పేరిట డ్రామా

హైదరాబాద్ మాదిరి విలీనం అయిన గుజరాత్ జునాఘడ్ గురించి బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదు

స్వాతంత్ర్యం, సాయుధ పోరాటంలో బీజేపీ పాత్రే లేదు

పహాల్గన్ ఘటన మోదీ, అమిత్ షా వైఫల్యం

రజాకార్ల ను బీజేపీ ఆర్ఎస్ఎస్ ఏనాడైనా వ్యతిరేకించారా?

రజాకార్లను వ్యతిరేకించింది కాంగ్రెస్ పార్టీ

పహాల్గమ్ ఘటన పై అనేక అనుమానాలు ఉన్నాయి

జరిగిన ప్రతి రక్తపాటు ( హింసా)ఘటనను బీజేపీ రాజకీయ లబ్ధి కోస్ ఉపయోగించుకుంటుంది


మిగతా 2లో


# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో

**ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఆవిష్కృతమైన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి సాధించుకోకపోతే భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసిన వారిగా మిగిలిపోతామని అన్నారు.**





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** “తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం. అందుకు అందరం ప్రతిజ్ఞ తీసుకుందాం. ఈ తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుకుందాం. ఎజెండాలు, జెండాలు పక్కన పెట్టి ప్రభుత్వం ప్రణాళికా బద్ధం చేస్తున్న అభివృద్ధిలో కలిసిరండి. ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది.

ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం అండగా ఉన్నంత కాలం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తాం. ఈ రోజు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతానని, అందుకు మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఉండాలి” అని ప్రజాపాలన దినోత్సవ వేదిక నుంచి ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు.

నిజాం నియంతృత్వ పాలనపై సాయుధ పోరాటంతో సామాన్యుడు సాధించుకున్న విజయానికి గుర్తుగా సెప్టెంబర్ 17 న నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# మహిళా ఆరోగ్యం పేదల సంక్షేమానికి పెద్దపీట

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం)** తిరుమలాయపాలెం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో “స్వస్త్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్” కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం అదే ఆవరణలో 21 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు తదనంతరం రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. “ఆడబిడ్డకు అన్ని విధాలా అండదండలుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం



పథకాలు అమలు చేస్తోంది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది” అని పేర్కొన్నారు మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా, వైద్య రంగాలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పూర్వ ప్రభుత్వాలు ఈ రంగాలను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బంది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కేంద్రం మహిళల ఆరోగ్య భద్రత కోసం 15 రోజులపాటు మాత్రమే కార్యక్రమాలు చేపడుతుంటే, ఈ ప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు

ప్రజాబలం

18 సెప్టెంబర్ 2025 గురువారం

# సోషలిజంతో ఆర్థిక మాంద్యానికి విరుగుడు!

భారతదేశంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కాలంలో పలువురు కార్యకర్తలు సోషలిజం వైపు ఆకర్షితులయారు. ఒకవైపున పెట్టుబడిదారీ ప్రపంచం యావత్తూ మహామాంద్యంలో పడి భారీ నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతూంటే, సోవియట్ యూనియన్ మాత్రం మహామాంద్యం ప్రభావం ఏమీ పడకుండా ముందుకు సాగింది. ఈ తేడా కొట్టొచ్చినట్టు కనిపించడంతో ఆ కార్యకర్తలు సోషలిజం వైపు ఆకర్షితులయ్యారు. అలా సోషలిజం వైపు వచ్చినవారిలో కామ్రేడ్ ఇఎంఎస్ నంబూద్రిపాద్ ఒకరు. ఆ సంగతి ఆయనే పేర్కొన్నారు. సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలోనే అంతర్గతంగా ఉన్న ఏదో ఒక లక్షణం వలన అది ఆర్థిక మాంద్యాన్ని నివారించగలుగుతోందని వారు భావించారు. అదే విధంగా వ్యవస్థ మొత్తంగా అధికోత్పత్తి జరిగే పరిస్థితిని కూడా సోషలిజం నివారించగలుగు తోందని వారు గుర్తించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఇందుకు భిన్నంగా ఉంటుంది. ఈరెండు వ్యవస్థలకూ తేడా ఎక్కడుంది? అందుబాటులో ఉన్న మొత్తం ఉత్పత్తి సాధనాలను అన్నింటినీ పూర్తి సామర్థ్యం మేరకు వినియోగించి గరిష్ట స్థాయి ఉత్పత్తి సాధించినప్పుడు అది ఆనాటి మార్కెట్‌లో ఉన్న డిమాండ్ కన్నా ఎక్కువగా ఉంటే అప్పుడు అధికోత్పత్తి సమస్య తలెత్తినట్టు పరిగణిస్తాం. అందుచేత ఈ పరిస్థితిని నివారించడానికి ఉత్పత్తి జరిగేచోట్ల అవసరం లేని ఉత్పత్తుల జాబితాలు చేరుతాయి. వాటి ఆధారంగా ఉత్పత్తులను పరిమితం చేస్తారు. మార్కెట్‌లో ఎంత డిమాండ్ ఉందో అంత మేరకే సరుకులు ఉత్పత్తి అయేట్టు చూస్తారు. కార్మికులకు డబ్బు రూపంలో చెల్లించే జీతాలు, ధరలు రెండూ ఎప్పటికప్పుడు మార్చుకోదగ్గట్టు ఉంటే అధి కోత్పత్తి సమస్య తలెత్తకుండా నివారించవచ్చునని బూర్జువా ఆర్థిక పండితులు అంటారు. వారి వాదన ఈ విధంగా ఉంటుంది: అధికోత్పత్తి జరిగి సరుకులు చెల్లుబాటు కాకుండా మిగిలిపోయినప్పుడు ఉత్పత్తి తగ్గుతుంది. దాని వలన కార్మికులకు చెల్లించే వేతనాలు తగ్గుతాయి. అప్పుడు మార్కెట్‌లో ఉన్న సరుకుల ధరలు తగ్గి దాని వలన ప్రజల దగ్గర ఉండే నగదు విలువ పెరుగుతుంది. అప్పుడు వారు మరింత ఎక్కువగా కొనుగోలు చేస్తారు. దాని వలన మొత్తంగా చూసినప్పుడు డిమాండ్ పెరుగుతుంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగి పూర్తి సామర్థ్యం తో ఉత్పత్తి మళ్ళీ చేయవలసిన పరిస్థితి వస్తుంది. ఆ ఉత్పత్తికి తగిన డిమాండ్ కూడా ఏర్పడుతుంది. ఐతే ఇది కొత్త రేట్లతో వేతనాలు పునర్ నిర్ణయం చబడేందుకు, సరుకుల ధరలు కొత్తగా నిర్ణయించబడేందుకు దారితీస్తుంది. అందుచేత పూర్తి ఉత్పత్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగకపోవడానికి, ఉపాధి పూర్తి స్థాయిలో కల్పించబడకపోవడానికి కారణం కార్మికుల వేతనాలు, సరుకుల ధరలు ఎప్పటికప్పుడు మార్చుకునే విధంగా లేకపోవడమే కారణం అని వారంటారు. క్లుప్తంగా చెప్పాలంటే, మార్కెట్లను వాటివరకూ అవి నడుచుకునేట్టు వదిలిపెట్టకుండా నియంత్రించడం వల్లే అధికోత్పత్తి సమస్య వస్తుందని వారు వాదిస్తారు. ఇలా జరగడానికి కారణం కార్మిక సంఘాలు ఉనికిలో ఉండడమేనని, ఆ సంఘాలు కార్మికుల వేతనాలను ఒక స్థాయి కన్నా తక్కువకు పడిపోకుండా అడ్డుపడతాయని, ఆ విధమైన జోక్యం కారణంగానే అధికోత్పత్తి ఒకవైపు, భారీ నిరుద్యోగం మరోవైపు తలెత్తుతాయని వారు అంటారు. అందుచేత అధికోత్పత్తి సమస్యను పరిష్కరిం చాలంటే ముందు కార్మికసంఘాలు లేకుండా చేయాలని, అప్పుడే మార్కెట్లు స్వేచ్ఛగా తమ పని తాము చేయగలుగు తాయని వారు చెప్తారు. మార్గరెట్ థాచర్ తదితరులు చెప్పినది ఇదే. అయితే ఈ బూర్జువా ఆర్థిక పండితులు చెప్పిన సిద్ధాంతం యావత్తూ ఒట్టి బూటకం మాత్రమే. అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడానికి కార్మికుల వేతనాలను తగ్గించడం, సరుకుల ధరలను తగ్గించడం వంటి చర్యలు చేపడితే అది ఉత్పత్తిని పెంచడం, ఉపాధి అవకాశాలను పెంచడం వంటి ఫలితాలకు దారి తీయదు సరికదా, పెట్టు బడిదారీ ఆర్థిక వ్యవస్థలో వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. అనేక పరిశ్రమలు రుణాలు తీసుకుని పని చేస్తాయి. ఈ రుణాలు డబ్బు రూపంలోనే లెక్కించబడతాయి. ఒకసారి వేతనాలతోపాటు సరుకుల ధరలు కూడా తగ్గి పోతే అప్పుడు ఈ పరిశ్రమలకు వచ్చే ఆదాయం తగ్గిపోతుంది. అప్పుడు ఆ పరిశ్రమలు తాము చెల్లించవలసిన రుణాలను తిరిగి చెల్లించలేని స్థితిలో పడిపోయి వారిలో చాలామంది దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేత కార్మికుల వేతనాలను, సరుకుల ధరలను తగ్గించడం వంటి చర్యలు డిమాండ్‌ను పెంచలేవు సరికదా ఉపాధి అవకా శాలు తగ్గిపోతాయి. చాలా పరిశ్రమలు మూత పడడం వలన ఉత్పత్తి తగ్గిపోతుంది. ఒకవేళ ధరలు తగ్గి జీతాలు మాత్రం తగ్గకుండా యూథాతథంగా కొనసాగితే అప్పుడు నిస్సందేహంగా డిమాండ్ పెరుగుతుంది. కాని పరిశ్రమల లాభాలు తగ్గిపోతాయి. అందుకే ఈ పరిష్కారానికి పరిశ్రమలు ఒప్పుకోవు. పైగా కొన్ని పరిశ్రమలకు నష్టాలు కూడా వస్తాయి. అప్పుడవి మూతబడతాయి. దాని వలన అటు ఉత్పత్తి, ఇటు ఉపాధి రెండూ తగ్గుతాయి. మొత్తమ్మీద చూస్తే పెట్టుబడివారీ వ్యవస్థలో అధికోత్పత్తి సమస్యను మార్కెట్ యంత్రాంగం ద్వారా ఎన్నటికీ పరిష్కరించలేం. సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ ఇందుకు పూర్తి భిన్నం. అక్కడ ఉత్పత్తి సాధనాలన్నీ సామాజికపరంగానే ఉంటాయి. అంటే ప్రభుత్వ యాజమాన్యంలోనే పరిశ్రమలన్నీ నడుస్తాయి. అన్ని పరిశ్రమల లాభాలూ ప్రభుత్వానికే చెందుతాయి. అందుచేత ఏదో ఒక పరిశ్రమకు లాభం వచ్చిందా లేక నష్టం వచ్చిందా అన్నది ఆ పరిశ్రమ యజమానికి, అంటే ప్రభు త్వానికి పెద్ద సమస్యగా మారదు. మొత్తం మీద అన్ని పరిశ్రమలనూ కలిపి చూసుకున్నప్పుడు తగినంత లాభం వచ్చిందా లేదా అన్నదే ప్రధానం ఔతుంది. అక్కడ నష్టాలు వచ్చినంత మాత్రాన పరిశ్రమను మూసివేయరు. అక్కడ ప్రభుత్వం అన్ని పరిశ్రమలనూ వాటి పూర్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి చేయమని ఆదేశించవచ్చు. అదే సమయంలో కార్మికుల వేతనాలను తగ్గించకుండా యధాతథంగా కొనసాగిస్తూ సరుకుల ధరలను తగ్గించవచ్చు, తద్వారా మార్కెట్ డిమాండ్ ను పెంచి సరుకులన్నీ చెల్లిపోయేట్టు చేయవచ్చు. ఈ క్రమంలో కొన్ని పరిశ్రమలకు నష్టం కూడా రావచ్చు. లాభాలార్జించే పరిశ్రమల నుండి ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. నష్టాలు వచ్చే పరిశ్రమలకు ప్రభుత్వం సబ్సిడీలు అందించి ఆదుకుంటుంది. మొత్తం మీద పరిశ్రమలన్నీ పూర్తి సామర్థ్యంతో పని చేస్తాయి. ఇలా పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి చేసినప్పుడు లాభాలను ఆర్జించే పరిశ్రమల లాభాలు బాగా పెరుగుతాయి. అవి నష్టాలు వచ్చే పరిశ్రమల వలన బడ్జెట్ కు కటిగే లోటును సైతం భర్తీ చేయగలుగుతాయి. దేశ బడ్జెట్ ఎప్పుడూ లోటులో పడదు. ఇంత గట్టిగా ఎలా చెప్పగలుగుతున్నాం? పెట్టుబడిలో పెరుగుదల ఉన్నంత కాలమూ ఆర్థిక వ్యవస్థలో పొదుపు కూడా పెరుగుతూనే వుంటుంది (ఇక్కడ విదేశీ పెట్టుబడులను పక్కన పెడదాం). కార్మికులకు చెల్లించే వేతనాలను వారు పూర్తిగా ఖర్చు చేసేస్తారని, పరిశ్రమల నుంచి వచ్చే లాభాలన్నీ పొదుపు రూపంలో ప్రభుత్వం దగ్గర చేరుతాయని అనుకుంటే, ఉత్పత్తిని పెంచడానికి పెట్టే పెట్టుబడులు అన్నీ అంతిమంగా లాభాలు పెరగడానికి దారి తీస్తాయని బోధపడుతుంది. మొత్తం మీద చూసినప్పుడు లాభాలార్జించే సంస్థలు నష్టాలలో ఉండే సంస్థల నష్టాలను అధిగమించే స్థాయిలో లాభాలను సాధిస్తాయి. అందుచేత సోషలిస్టు సమాజంలో అన్ని పరిశ్రమలనూ వాటి వాటి పూర్తి ఉత్పత్తి సామర్ధం మేరకు ఉత్పత్తి చేసేలా నడిపించవచ్చు, వాటిలో నష్టాలొచ్చే పరిశ్రమలకు సబ్సిడీలు కూడా అందించవచ్చు. దీన్ని బట్టి సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ ఎల్లప్పుడూ తన పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో పని చేయగలుగుతుంది అని స్పష్టం ఔతోంది. ఏ పరిశ్రమకు ఆ పరిశ్రమ విడివిడిగా లాభాలను ఆర్జించితీరాలన్న నియమం లేదు. ఐతే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో కూడా మార్కెట్‌లో డిమాండ్‌లో ఎగుడుదిగుడులు ఉంటాయి. ఎందుకంటే పెట్టే పెట్టుబడులలో ఎక్కువ తక్కువలు చోటు చేసుకుంటాయి. దానికి ఉన్న కారణాలలో ఒక ముఖ్యమైన కారణం ఇలా ఉంటుంది: సోష లిస్టు నిర్మాణం ప్రారంభం అయినప్పుడు పరిశ్రమల స్థాపనకు కావల్సిన యంత్రాల కోసం, పరికరాల కోసం ఎక్కు వగా పెట్టుబడులు అవసరం అవుతాయి. కొన్ని సంవత్సరాలు గడిచాక ఆ యంత్రాలు, పరికరాలు పాతబడిపోయి కొత్త వాటి కోసం మళ్లీ ఎక్కువ పెట్టుబడులు అవసరం అవుతాయి.

# గాంధీ భవన్ లో

## తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

రాజకీయాలను పారదర్శక దృష్టితో చూడటం లేదు

అధికారమే పరమావధిగా మోదీ, అమిత్ షా తీరు

స్వయం ప్రతిపత్తి గల రాజ్యాంగ సంస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తోంది

పహాల్గామ్ ఘటన తర్వాత పాక్తో క్రికెట్ మ్యాచ్లను ఎందుకు నిర్వహిస్తోంది

బీసీసీఐ అధ్యక్షుడు అమిత్ షా కొడుకు జై షా? అసలు మ్యాచ్లను ఎందుకు నివహిస్తున్నారు

నెహ్రూ ఆదేశాలతో పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేశారు

రామనంద తీర్థ, జమాలపురం కేశవ రావ్, బూర్గుల రామకృష్ణ రావ్, పివి లాంటి వాలను స్మరించుకోవాలి

ఇప్పుడు ఉన్నది పాత బీజేపీ కూడా కాదు.. ఇది 2014 నుంచి పుట్టిన మోడీ షా బీజేపీ..

బీజేపీకి చరిత్ర తెలియదు.. చరిత్ర ను తిరగరాసుడు తెలుసు..

వీళ్ళకి గాంధీ అంటే పడదు ఆయన ను హత్య చేసిన గాడ్సే దేవుడు..

తెలంగాణ విలీనం దినోత్సవం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విలీనానికి కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలు, పోరాటాలను ఈ రోజున స్మరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. విలీనం కోసం అహర్నిశలు కృషి చేసిన రామనంద తీర్థ, జమాలపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పీవీ నరసింహరావు వంటి మహనీయులను, నిజాం వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి, కమ్యూనిస్టు యోధులను స్మరించడం ప్రతి తెలంగాణ వాసి బాధ్యత అన్నారు.

బీజేపీ పాత్రపై స్పందిస్తూ...ఆ పార్టీ 1980లో పుట్టిందని, స్వాతంత్ర్యం, తెలంగాణ విలీన పోరాటాలకు సంబంధం లేనిదని ఎద్దేవా చేశారు. "ఇది పాత బీజేపీ కూడా కాదు.. 2014లో పుట్టిన మోడీ–షా బీజేపీ. వీరికి చరిత్ర తెలియదు, చరిత్రను వక్రీకరించడం మాత్రమే తెలుసు. గాంధీని గౌరవించని, గాడ్సేను దేవుడిగా చూసే వారి నుండి దేశభక్తి ఆశించడం వృథా" ప్రయాసగా అభివర్ణించారు.

1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం "ఆపరేషన్ పోలో" ద్వారా నాలుగు రోజుల్లో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిందని గుర్తుచేశారు. కానీ, నేడు అదే పటేల్ పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ ఆయన చేసిన విలీనాన్ని "విమోచన"గా పిలవడం పటేల్ ను అవమానించడం కాదా అని ప్రశ్నించారు.

ప్రస్తుతం అన్ని రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ఎన్నికల సంఘాన్ని లొంగదీసుకుని మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనను ఆయన తీవ్రంగా విమర్శించారు. బీహార్‌లో ఓటు దోపిడీ ప్రయత్నాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ నడిపిస్తున్న "ఓటు చోరీ ఉద్యమం" బీజేపీ గుండెల్లో వణుకు పుట్టిస్తున్నదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ త్యాగస్వరూపమని, స్వాతంత్ర్యం కోసం అనేక మంది నాయకులు జైలు పాలయ్యారని... సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ప్రధాని అయ్యే అవకాశమున్నా ఆర్థిక నిపుణుడు డా. మన్మోహన్ సింగ్‌ను రెండుసార్లు ప్రధాని చేశారు అనేది కాంగ్రెస్ త్యాగానికి నిదర్శనం అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అద్భుతమైన ప్రజా పాలన కొనసాగుతోందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం నుంచి సన్నబియ్యం వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో

మొదటి పేజీ తరువాయి

"నిజాం నిరంకుశ పాలనపై జరిగిన పోరాటంలో 1948, సెప్టెంబర్ 17 రోజున ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛా పతాకను ఎగుర వేసిన రోజు. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు.

అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలు రాయి. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.

అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం.

ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలన్న తపనతో పని చేస్తున్నాం.

విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం. గొప్ప విజన్‌తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం. భవిష్యత్‌లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నాం. రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం.

మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి" నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్, మహిళా మార్ట్ లు అందుకు నిదర్శనం.

హరిత విప్లవం నుండి ఉచిత విద్యుత్ వరకు, రుణమాఫీ నుండి రైతు భరోసా వరకు రైతుల కోసం మనం రూపొందించిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్రను సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేసి దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసి పెట్టుబడికి భరోసా ఇచ్చాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. కేవలం ఏడాది కాలంలో లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలు రైతుల ప్రయోజనాలపై ఖర్చు చేసిన ప్రభుత్వం ఈ దేశంలో మరొకటి లేదు.

ప్రజా ప్రభుత్వం తొలి 20 నెలల్లోనే ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా సుమారు 60 వేల ఉద్యోగాల భర్తీ చేశాం. సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం.

భూ పోరాటాల చరిత్రనే తెలంగాణ చరిత్ర. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి కారణంగా తెలంగాణ రెవెన్యూ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తమైంది. అందుకే భూ భారతి చట్టం తెచ్చాం. క్షేత్ర స్థాయిలో ఈ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు ఇటీవలే 5 వేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించాం.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు గ్రామాల్లో పేదల ఆత్మగౌరవ ప్రతీకలు. కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నప్పుడు ఆ పేదల కళ్లలో చూసిన ఆనందం నాకు ఎనలేని తృప్తినిచ్చింది.

సన్నబియ్యం సంక్షేమ పథకానికి ఈ రోజు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ. దేశంలో మరే రాష్ట్రంలో ఇటువంటి పథకం లేదు. రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి నిత్యం సన్నబియ్యంతో ఈ రోజు భోజనం చేయగలుగుతున్నారు.

కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ జీవనాడులు. ఆ నదుల్లో మనకు హక్కుగా దక్కాల్సిన నీటి వాటాలపై రాజీ పడేది లేదు. ప్రతి చుక్క నీటిపై పక్కా హక్కులు సాధించే దిశగా కృష్ణా జలాల విషయంలో న్యాయ పోరాటానికి సిద్ధమయ్యాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరేలా వ్యూహరచన చేస్తున్నాం.

ఆ దిశగా మొత్తం రాష్ట్రానికి మేం మాస్టర్ ప్లాన్‌ను తయారు చేస్తున్నాం. రోడ్లు, విద్యుత్, రహదారులు, రవాణా సదుపాయాలు, మురుగు నీటి పారుదల, వాతావరణ స్వచ్ఛత ఇలా అన్నీ కోణాల్లో అత్యంత స్వచ్ఛమైన, సుఖమైన జీవన ప్రమాణాలతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి. లక్షల కోట్ల అంతర్జాతీయ పెట్టుబడులకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది.

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, గాంధీ సరోవర్ ప్రాజెక్టు ఉండబోతున్నాయి. మూసీ పరివాహక ప్రాంతం నైట్ ఎకానమీ కొనసాగించేలా తీర్చిదిద్దాలని సంకల్పించాం. ప్రపంచానికే ఆదర్శంగా నిలబడే మూసీ పునరుజ్జీం కోసం రూపొందించనున్న ప్రణాళికలను 2025 డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం. ఓఆర్ఆర్‌పై తలపెట్టిన గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ఒక గొప్ప స్వాగత తోరణంగా నిలుస్తుంది. 24 వేల కోట్ల రూపాయల అంచనాతో మెట్రో రెండవ దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం. ఇప్పుడున్న 69 కిలోమీటర్ల మెట్రో మార్గానికి అదనంగా రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం జరుగుతుంది.

రాష్ట్ర అభివృద్ధికి రాచమార్గంగా నిలబడనున్న 360 కిలో మీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు అనుగుణంగా రీజినల్ రింగ్ రైల్ కోసం కేంద్రం దాదాపుగా అంగీకరించింది. గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై బుల్లెట్ ట్రెయిన్ అడుగుతున్నాం. ఏ గ్రామమైనా, జిల్లా అయినా, రాష్ట్రం, దేశం ముందుకు వెళ్లాలంటే ప్రణాళికలు అవసరం. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది.

ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. డిసెంబర్ 9 న రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తాం.

ఈ సంకల్ప పత్రాన్ని కార్యచరణలో పెట్టి 2047 నాటికి దేశ ప్రగతిలో తెలంగాణది కీలక పాత్రగా చేయడమే మా సంకల్పం. మా సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలి. సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం... ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలి. ఆ బాధ్యత మాది. అందుకు ప్రజల సంపూర్ణ సహకారం కావాలి.." అని అన్నారు. ఈ ప్రజా పాలన దినోత్సవ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, డీజీపీ జితేందర్‌తో పాటు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వాస్తు శిల్పి,ప్రతిమ శాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ

## ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్,ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 :** వాస్తు శిల్పి,ప్రతిమ శాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ అని ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్,ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ విశ్వకర్మలు దేశానికి చెందిన సుందర నగరాలను,శిల్పకళా సౌందర్యాలను అద్భుతంగా తీర్చిదిద్దిన వారని అన్నారు.సమాజంలో మనుషులు సుఖంగా జీవించడానికి అవసరమైన అన్ని రకాల పనిముట్లను, వస్తువులను తయారు చేసే విశ్వకర్మలకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు.మన సంస్కృతిలో విగ్రహాల రూపకల్పనపై భావితరాలకు దిశా నిర్దేశం అందించిన మహనీయుడు విరాట్ విశ్వకర్మ అని, విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం,విశ్వకర్మ వారసులు విజయ్ కుమార్,రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా మెడికల్ కాలేజీ అనుబంధ ఆసుపత్రులలలో వైద్య సేవల బలోపేతం పై ఉన్నత స్థాయి సమీక్ష.

**ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ లో వైద్య సేవల బలోపేతం పై సుదీర్ఘ చర్చ .**

**ఆసుపత్రి లోని పాత భవనాల పరిస్థితి పై క్షేత్ర స్థాయి లో పర్యటించి తక్షణమే నివేదిక సమర్పించాలని మంత్రి TGMSIDC ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం .**

**ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ కు హెల్త్ హబ్ బ్రాండ్ గా ఉస్మానియా డాక్టర్లు గుర్తింపు తెచ్చారన్నారు.**

**వైద్య , ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహా సమీక్షలో వెల్లడి.**





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఉస్మానియా మెడికల్ కాలేజీ అనుబంధ ఆసుపత్రులలలో వైద్య సేవల బలోపేతం పై రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు .

ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబందంగా ఉస్మానియా హాస్పిటల్‌తో పాటు, నీలోఫర్ హాస్పిటల్, సరోజిని దేవి కంటి ఆస్పత్రి, ఎంఎన్‌జే కేన్సర్ హాస్పిటల్, టీబీ అండ్ చెస్ట్ హాస్పిటల్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, సుల్తాన్ బజార్ మెటర్నిటీ హాస్పిటల్, పెట్లబుర్జు మెటర్నిటీ హాస్పిటల్, ఈఎన్‌టీ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్ లు అనుబంధంగా విశేష వైద్య సేవలను అందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉస్మానియా హెల్త్ హబ్ గా , బ్రాండ్ గా ఉస్మానియా డాక్టర్లు గుర్తింపు తెచ్చారన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ఉస్మానియా అనుబంధ ఆసుపత్రులలో వైద్య సేవల బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను ఆదేశించారు .

ఈ సమీక్షలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఆసుపత్రి లో వైద్య సేవల బలోపేతం పై సుదీర్ఘంగా చర్చించారు . ఆసుపత్రి లోని పాత భవనాల పరిస్థితి పై క్షేత్ర స్థాయి లో తక్షణమే పర్యటించి వచ్చే రెండు , మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని %ు+మీా×ణజ% ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .

ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ కు పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు ఆసుపత్రి లో మౌలిక సదుపాయాల కల్పన , %HR% , ఎక్విప్ మెంట్లు రిపేర్లు , R O వాటర్ ప్లాంట్ , శానిటేషన్ , డ్రైనేజీ సిస్టం , ఇన్రా్ఫ , అంతర్గత రోడ్లు , రోగుల కు అవసరమైన సౌకర్యాల కల్పన కు పెద్దపీట వేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం OP , IP సేవల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ లో మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశించారు . ఉస్మానియా బ్రాండ్ ఇమేజ్ కు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు పూర్వవైభవాన్ని తెచ్చేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలన్నారు.సరోజినీ దేవి కంటి హాస్పిటల్ పై మంత్రి దామోదర్ రాజనర్సింహా చర్చించారు . ఆధునిక కాలానికి అనుగుణంగా ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కు పెద్దపీట వేయాలన్నారు . OP , IP , ఎక్విప్ మెంట్స్ రిపేర్లు, సాంకేతిక సిబ్బంది , డాక్టర్లు , నర్సింగ్ సిబ్బంది , ఉన్న పాత భవనాల పరిస్థితి పై చర్చించారు

ఈ సమీక్ష లో హెల్త్ సెక్రటరీ డా క్రిస్టినా , DME డా . నరేంద్ర కుమార్ , ఉస్మానియా అనుబంధ మెడికల్ కాలేజీ ల HoD లు పాల్గొన్నారు .

# దేశానికి దిక్సూచిలా తెలంగాణ విద్యా విధానం ..

**భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడలు మేళవింపుతో ఉండాలి...**

**విజన్ డాక్యుమెంట్ 2047లో విద్యా విధానానికి ప్రత్యేక అధ్యాయం..**

**విద్యా రంగం సమూల ప్రక్షాళనే మా ధ్యేయం**

**సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం..**

**తెలంగాణ విద్యా విధానంపై సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**తమ అభిప్రాయాలు... అనుభవాలను వెల్లడించిన విద్యావేత్తలు...**





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్: క్షేత్ర స్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు రూపొందించే తెలంగాణ విద్యా విధానం Telangana Education Policy-TEP భారతదేశ విద్యా విధానానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదని... జ్ఞానం ఉన్న చోట భాష లేదని.. రెండు ఉన్న చోట నైపుణ్యాలు లేవని.. కానీ ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం నివేదిక రూపకల్పనపై తెలంగాణ సెక్రటేరియట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో విద్యా రంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం... నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని... ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగం ప్రాధాన్యతను గుర్తించినందునే ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలో విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ఉన్న కాలంలో ఉద్యోగావకాశాలకు అనేక పరిమితులు ఉన్నాయని సీఎం అన్నారు. సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినప్పటికీ విద్యాప్రమాణాలు ఆస్థాయిలో పెరగకపోవడంతో వాటిని అందిపుచ్చుకోవడంలో మనం విఫలమవుతున్నామని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఇంజినీరింగ్ కళాశాలలు వచ్చినందునే పెద్ద సంఖ్యలో సాఫ్ట్ వేర్ రంగంలో మన యువత రాణిస్తున్నారని సీఎం తెలిపారు. అయినప్పటికీ మన రాష్ట్రం నుంచి ఏటా బయటకు వస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పది శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. తగినంత నైపుణ్యం లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆ రంగంలో నైపుణ్యాలు పెంచడంతో పాటు ఇంకా పలు రంగాల్లో అవకాశాలు విస్తృతమైనందున ఆ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యా రంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు.

విద్యా రంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ఏటికేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పడుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు.

నర్సరీకి ప్రైవేటు పాఠశాలలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడడం లేదన్నారు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఆ రకమైన ధీమా కల్పించగల్గితే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చుతారని.. తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సీఎం సూచించారు.

విద్యార్థుల సంఖ్యకు తగినట్లు ఉపాధ్యాయులు ఉండాలనే ఉద్దేశంతో తాము అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టేలా వారికి ప్రమోషన్లు, బదిలీలు చేశామన్నారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం చేపట్టామని సీఎం తెలిపారు. ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయాలు గతంలో సైద్ధాంతిక భావజాలలకు నిలయంగా నిలిచి ప్రజా సమస్యలపై ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టేవని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వ విద్యాలయాల స్థాయి వరకు విద్యా ప్రమాణాలు పడిపోవడం.. నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు లభించకపోవడంతో విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోతున్నారని సీఎం అన్నారు. మన చదువులు భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో ఉండాలని సీఎం అన్నారు. దేశంలో ఐటీఐలు ప్రారంభించినప్పుడు ఉన్న డీజిల్ ఇంజిన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే నేటికీ ఐటీఐల్లో ఉన్నాయని సీఎం తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు అందించే కోర్సులను అందించేందుకు ఐటీఐల్లో కోర్సులను మార్చామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఇప్పటి వరకు విద్యా రంగంపై తాము చేసిన కృషితోనే తాము సంతృప్తి చెందడం లేదని.. ప్రాథమిక దశ నుంచి యూనివర్సిటీల వరకు సమూల ప్రక్షాళన చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.

రానున్న 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సీఎం అన్నారు. డిసెంబరు 9వ తేదీన ఆవిష్కరించనున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్–2047లో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని సీఎం వెల్లడించారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకొని ఇందులో ఉన్న విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం కోరారు.

విద్యా వ్యవస్థ వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం కాకుండా నిరుపేదలకు లబ్ధికలిగేలా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల పేరిట విద్యార్థులను చిన్నతనం నుంచే వేరు చేస్తున్నామని... దానిని రూపుమాపి అంతా ఒకటే అనే భావన కలిగించేలా విద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని సీఎం అన్నారు. మీరు రూపొందించే తెలంగాణ విద్యా విధానం దేశానికి దిక్సూచిలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలని సీఎం సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా వినియోగించుకునేలా విద్యా విధానం ఉండాలన్నారు.

విద్యా విధానంపై ఎంత వ్యయానికైనా తాము వెనుకాడమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతులు, ప్రమాణాల మెరుగుకు ఖర్చు చేయాలని నిర్ణయించామని తెలిపారు. విద్యపై చేసే వ్యయాన్ని వ్యయంగా కాక పెట్టుబడిగా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించామన్నారు.

విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కోరామని సీఎం తెలిపారు. తెలంగాణ విద్యా విధానంలో సిలబస్ రూపకల్పన, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరమని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం ఛైర్మన్ కేశవరావు మాట్లాడుతూ విద్యా కమిషన్, ఇతర భాగస్వాములతో తాము విస్తృత సంప్రదింపులు చేశామన్నారు. గణాంకాల కన్నా నాణ్యత ప్రధానమని, విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలనేది తమ అభిప్రాయమన్నారు...ఏఐ వంటివి ఎన్ని వచ్చినా అవి గురువుకు ప్రత్యామ్నాయం కావన్నారు.

విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ.వి.సుబ్బారావు దేశ యువతలో మూడో వంతు %చీజుజు% గాఉన్నారని...దాని అర్థం నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ అని ఓ సర్వే తేల్చిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల పెంపునకు చేసిన కృషి అభినందనీయమన్నారు. లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తన సేవలను విద్యా రంగానికి వినియోగించుకోవాలని... విద్యా వలంటీర్ గా వినియోగించుకోవాలనిలి కోరారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి తాము స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నామని... ఒక్క ఏడాదిలో 180 పేటెంట్లు పొందామని సీఎం తెలిపారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ విద్యా విధానం కొలువుల సాధనకే కాకుండా అత్యుత్తమ మానవునిగా తీర్చిదిద్దేదిగా ఉండాలని అభిప్రాయపడ్డారు.

సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎమ్మెల్సీలు ఏ.వి.ఎన్.రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, ప్రొఫెసర్ సుబ్బారావు, సీఐఐ శేఖర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, అక్షరవనం మాధవరెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఫ్రొపెసర్ గంగాధర్, విశ్రాంత ఐఏఎస్‌లు మిని మాథ్యూ శ్రీమతి రంజీవ్ ఆచార్య, ప్రొఫెసర్ శాంతా సిన్హా తదితరులు మాట్లాడారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, అధికారులు జయేశ్ రంజన్, శ్రీదేవసేన, కృష్ణ ఆదిత్య, నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం ఘన విజయం

### జిల్లావ్యాప్తంగా 500 మంది రక్తదానం
### రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారు
### బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం)** ఖమ్మం భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన రక్తదాన శిబిరాల్లో 500 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు బుధవారం నగరంలోని టీఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి దాదాపు 225 మంది నుంచి వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రక్తదానం చేసిన వారంతా ప్రాణదాతలుగా నిలుస్తారని కొనియాడారు. ప్రమాదాలు, ప్రసవ సమయాల్లో రక్తం అవసరమైన వారికి దాతలు ఇచ్చిన రక్తం ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు.

ప్రధాని మోదీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న 'సేవా సంకల్ప్ వాక్'లో భాగంగానే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని ఇవ్వడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా 1950 సెప్టెంబర్ 17న సాధారణ కుటుంబంలో పుట్టిన మోదీ, కష్టపడి ఎదిగి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. ఎనిమిదేళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్‌లో చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని, అనంతరం బీజేపీలో అంచెలంచెలుగా ఎదిగి దేశానికి ప్రధాని అయ్యారని




వివరించారుఈ శిబిరంలో ముందుగా నెల్లూరి కోటేశ్వరరావు రక్తదానం చేయగా, అటు తరువాత నాయకులు కార్యకర్తల నుంచి నోవా కేర్ బ్లడ్ సెంటర్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, మందడపు సుబ్బారావు , దుద్దుకూరి వెంకటేశ్వర్లు , గోంగూర వెంకటేశ్వర్లు , శీలం పాపారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నకరికంటి వీరభద్రం, సుదర్శన్ మిశ్రా, జ్వాలా నరసింహారావు, పమ్మి అనిత,అల్లిక అంజయ్య, మంద సరస్వతి, యార్లగడ్డ రాఘవరావు , దుద్దుకూరి కార్తీక్ , నల్లమస శ్రీనివాస్, వీరవల్లి రాజేష్ , రజనీ రెడ్డి, శ్రీరామనేని మనీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దార్ల మల్లీశ్వరి , గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ గుప్తా, వంశీ వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే
### పోలిసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్



**రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 17: (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు.

ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ 09/12/2023న కొలువుదీరింది.

గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది.

ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించింది.

2047 నాటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ %-% 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు, ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 :** సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అటవీ శివ్ ఆశిష్ సింగ్ తో కలిసి దండేపల్లి మండలం దమ్మన్నపేట, పాలగొర్రి గ్రామాల గిరిజన సంఘాల ప్రతినిధులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని, దాడులకు పాల్పడకూడదని తెలిపారు.సాగు చేసుకునేందుకు సుమారు 104 ఎకరాల భూమిలో అవకాశం ఉందని, అటవీ ప్రాంతాలలో కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్మెంట్ క్రింద గిరిజనులు వెదురు పంట సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.అటవీ ప్రాంతాలలోని గిరిజనులు అటవీ భూములలో వెదురు పంట సాగు చేసేందుకు గుంతలు త్రవ్వడం, మొక్కలకు నీటిని అందించడం, యూరియా ఇతర పనులకు నిధులు మంజూరు చేయడమే కాకుండా వెదురు పంటను విక్రయించుకుని ఆదాయం పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.సీతాఫలం, ఉసిరి,అల్లనేరేడు పంట సాగుకు అవకాశం ఉంటుందని తెలిపారు.దిగుబడి వచ్చిన తర్వాత పంట విక్రయించుకునే సమయంలో కమ్యూనిటీ/సొసైటీ నిబంధనల ప్రకారం పంట విక్రయించిన డబ్బులు సొసైటీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, లావాదేవీలకు సొసైటీ ప్రతినిధులు జవాబుదారీగా ఉంటారని తెలిపారు. డి.పి.ఆర్.ను రైతుల అంగీకారం మేరకు ప్రతిపాదించడం జరుగుతుందని, అటవీ శాఖ నిబంధనలను పూర్తిగా పాటించినట్లయితే రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, గిరిజనులు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, రెవెన్యూ, అటవీ, పంచాయతీ శాఖల అధికారులు,సంబంధిత అధికారులు,గిరిజన రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 17:**మందమర్రి మున్సిపాలిటీలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు మువ్వన్నెల జాతీయ జెండా ఎగురవేసారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ ఈరోజు సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక గౌరవప్రదమైన రోజన్నారు. ఇదే రోజు 1948లో నిజాం పాలన నుండి విముక్తి పొందిన రోజని ఈ విమోచనతో తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం, ప్రజాస్వామ్యం మరియు స్వీయ పాలన సాధ్యమైనదన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మనం ప్రతి ఏడూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. మన పట్టణ అభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మంచినీటి సరఫరా, సురక్షిత వాతావరణం మరియు బలమైన పౌర సదుపాయాలు, పక్కా రోడ్లు వంటి మొదలగు రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతో వీటిని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. మనమందరం కలిసి పనిచేస్తే మాత్రమే మందమర్రి పట్టణాన్ని ఒక ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దగలుగుతామని తెలిపారు. అనంతరం స్వచ్ఛభారత్ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛహీ సేవ ప్రోగ్రాం లో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. తదనంతరం స్వచ్ఛహీ సేవ (ప్లెడ్జ్) ప్రతిజ్ఞ అందరూ కలిసి చదివారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎం. ఎ. సమీర్, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్ ఎన్ రాజకుమార్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ. శిరీష్, సిస్టమ్ అసిస్టెంట్ వి. ప్రభాకర్ రెడ్డి, ఈ. కుమార్, మెప్మా విభాగం ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, 24 వార్డుల రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బంది తదితర మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.




# అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలు
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 17 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం స్వశక్తి నారి శశక్తుపరివార్ లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకులు కోటేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి వైద్య ఆరోగ్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన స్త్రీ – శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రం,జిల్లా ఆసుపత్రి, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహిళల ఆరోగ్యం,శ్రేయస్సు సమర్థవంతంగా ఉన్నట్లయితే శక్తివంతమైన కుటుంబం తయారవుతుందని తెలిపారు.ఈ శిబిరాలలో మహిళలు, యువతులు,పిల్లల కోసం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,సరైన పౌష్టిక ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. టీకాలు, శుభ్రత,శారీరక దారుఢ్యం,మానసిక ప్రశాంతత వంటి ఆరోగ్యకరమైన ఆచారాలను దైనందిన జీవితంలో ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను ఆచరించడంపై వివరించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ ప్రసాద్,డాక్టర్ కృపాబాయి,డాక్టర్ హాభీష్మ,డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సుధాకర్ నాయక్,డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి,ఇతర వైద్యాధికారులు, వైద్యులు,ఆరోగ్య,ఆశ కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ప్రారంభం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 17** మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జి.ఎం ఎన్.రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛతాహి సేవ%-%2025, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు నేటి నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. స్వచ్ఛ క్యాంపెయిన్ లో భాగంగా, జి.ఎం కార్యాలయంలో గల అవసరం లేని వ్యర్థాలను తొలగించి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్రను పోషించాలని అన్నారు. అదేవిధంగా మందమర్రి యాపల్ పోస్ట్ ఆఫీస్ నుండి మందమర్రి ఏరియా సివిల్ కార్యాలయం వరకు గల పిచ్చి మొక్కలను జి.ఎం పాల్గొని తీసివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీజీ ఎటువంటి భారతదేశాన్ని చూడాలని కలలు కన్నారో అది ఒక్క స్వాతంత్ర్య రాజకీయ భారతమే కాదు పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛ తెలంగాణాను సాధించి తద్వారా స్వచ్ఛభారత్ ను సాధించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. నేను పరిశుభ్రంగా ఉండటంతోపాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తానని ఉద్యోగులందరితో ప్రతిజ్ఞ చేయించారు.అందరికంటే ముందు ప్రతి ఒక్కరు వారి కుటుంబాన్ని పరిసరాలను మరియు కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ప్రపంచంలోని ఏ దేశం లో నైనా పరిశుభ్రత కనిపిస్తుందంటే దానికి కారణం ఆ దేశ ప్రజలు దాన్ని పరిశుభ్రంగా ఉంచుతారు మరియు ఇతరులను అపరిశుభ్రత చేయనీయక పోవటమే అని అన్నారు. ఈ రోజు పరిశుభ్రత గురించి వేసిన ఈ ముందడుగు తెలంగాణ రాష్ట్రాన్ని మరియు భారత దేశాన్ని శుభ్రపరచడంలో సహాయంచేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం విజయప్రసాద్, ఏఐటియుసి మందమరి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓ ఏఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎన్విరాన్ మెంటల్ అధికారి వెంకటరెడ్డి, డీజీఎం ఆర్ వి ఎస్ ఆర్ కే ప్రసాద్, వీటిసి మేనేజర్ శంకర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ గీతిక, జి.ఎం కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం)** ఖమ్మం దానవాయిగూడెంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . తోలుతూ స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి విశ్వకర్మ నూతన జెండా ఆవిష్కరణ చేయుట జరిగినది . ఈ కార్యక్రమానికి 59వ డివిజన్ కార్పొరేటర్ బట్టుపోతుల లలిత రాణి మరియు అన్ని రాజకీయ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . వి శ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం వారు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి గుడి కట్టుటకు స్థలము అడగటం జరిగింది . వారు వెంటనే స్పందించి తప్పకుండా సహాయం చేస్తానని మాట ఇచ్చారు అన్ని పేర్కొన్నారు . రాజకీయ పార్టీ నాయకులు కూడా ఎల్లవేళల మీకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు తాటికొండ వెంకటాచారి , ఉపాధ్యక్షులు అనుమల సోమేశ్వర చారి , ప్రధాన కార్యదర్శి ముమ్మడి రాజయ్య , కోశాధికారి జుజ్జూరు వెంకటేశ్వరరావు , ఆర్గనైజింగ్ సెక్రటరీ వోలోజు రామాచారి , తాడోజు వెంకటాచారి , కన్నె కంటి అమరేంద్ర చారి , కందుకూరి విక్రమ్ , ఎర్రోజు వెంకటాచారి , అనుముల జనార్ధన చారి , సుంకర శ్రీనివాసాచారి , చిట్టోజు రామబ్రహ్మాచారి , అబ్బోజు నాగార్జున , రామడుగు మహేష్ , తునికి పాటి ఈశ్వర చారి , చింతోజు నవీన్ మరియు రాష్ట్ర జిల్లా నగర నాయకులు పాల్గొన్నారు .





## మందమర్రిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 17:**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోగల వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా బుధవారం రోజున విశ్వకర్మ జయంతిని ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండగ విశ్వకర్మ జయంతి అని అన్నారు. పురాణాల ప్రకారం, విశ్వకర్మ పుట్టిన రోజునే 'విశ్వకర్మ జయంతి'గా జరుపుకుంటారన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 న దేవ శిల్పి విశ్వకర్మ జన్మించిన రోజు కాబట్టి ఈ పవిత్రమైన రోజున ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. ఇదే రోజున కన్య సంక్రాంతి కూడా వస్తుందని విశ్వకర్మ పూజతో పాటు సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని చాలా మంది నమ్ముతారన్నారు. విశ్వ కర్మ సూర్యుని కిరణాల కు రూపం ఇచ్చాడని, అందుకే ఆయనను పౌరాణిక కాలపు ఇంజనీర్ అని కూడా అంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి లక్ష్మినారాయణ, రేవెల్లి రాజయ్య, పుసాల శ్రీనివాస్, ముత్తోజు రాజు, సిరికొండ డింగరాచారి, కటుకోజ్వల వేణు, గొల్లపెల్లి బ్రహ్మచారి, వలబోజు రాజవీరు, వలబోజు బ్రహ్మచారి,వలబోజు కిషోర్, మొగులోజు సాయి, పుసాల రాజేందర్,ఎర్రోజు శ్రీనివాస్, హరీష్ లు పాల్గొన్నారు.

# జి.ఎం కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 17** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ముందుగా అన్ని విభాగాల అధిపతులకు మరియు సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు మనం గర్వంతో జరుపుకుంటున్న రోజు. "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం". ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం- ప్రజల పాలనలో భాగస్వామ్యం, ప్రజల సమస్యలకు సమాధానాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించడమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తోంది. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్, మహిళల శ్రేయస్సు అన్నీ ప్రజల కోసం ఉండే విధంగా కార్యాచరణ జరుగుతోందని అన్నారు. ప్రజా పాలన దినోత్సవం అనేది ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని వాటికి తక్షణమే పరిష్కారం చూపించడానికి ఏర్పాటు చేసిన వేదికఇది ప్రజాస్వామ్యానికి ఉన్న అసలు ఆత్మని ప్రతిబింబిస్తుంది అని అన్నారు. ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, అవసరాలను నేరుగా అధికారుల ముందుంచి వెంటనే పరిష్కారం పొందడం ఒక గొప్ప సంప్రదాయమన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న ఈ పద్ధతి వలన పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన వైఖరి పెరిగాయన్నారు.

ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే వేదిక దొరకడం వలన ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడింది.

అందువల్ల ఈ ప్రజా పాలన దినోత్సవం మనందరికి ఒక పండుగ వంటిది. ఇది ప్రజలకు సమాధానం ఇచ్చే రోజు, ప్రజలకు పాలనలో భాగస్వామ్యం కలిగించే రోజు, ప్రజాస్వామ్యానికి ఉత్సవం జరుపుకునే రోజన్నారు. చివరగా, మన అందరి సహకారంతో ఈ దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేయాలనీ. పాలన అనేది ప్రజల కోసమేనని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.అందరూ కష్టపడి పనిచేసి ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయవలసిందిగా ఏరియా జనరల్ మేనేజర్ సూచించారు. ముఖ్యంగా జి. ఎం కార్యాలయంలో పనిచేస్తున్న మీ అందరి ఆఫీసులో మీ టేబుల్ మీద ఉన్నటువంటి ఫైల్స్ అన్నింటిని పూర్తి చేసుకొని జీరో పెండెన్సీ విధంగా అడుగులు వేయాలని ఈ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా మీ అందర్నీ కోరడమైనదని

వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచెస్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ ఏ.ఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం ఈ అండ్ ఎం ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జనరల్ మేనేజర్ ర్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం
హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
నిక్షయ్ మిత్ర కింద 10 మందికి పోషకాహారం పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ -17(ప్రజాబలం ప్రతినిధి)**మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిప్రభుత్వ విప్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు.మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ

స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, నిశ్చయిమిత్ర వాలంటరీలు రిజిస్ట్రేషన్లు చేస్తారని వివరించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతరం పది మందికి టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల మర్పల్లి,పాఠశాలలో ఘనంగా జెండా ఆవిష్కరణ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 17( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా** : మర్పల్లి / మండల పరిధిలోని గుండ్ల మర్పల్లి పాఠశాలలో ఘనంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు నాయకులు మల్లేశం విద్యార్థి సంఘం జాతీయ నాయకుడు ఈశ్వర్ యువకులు విద్యార్థులు జెండా ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# త్యాగధనుల ఫలితమే నేటి ప్రజాపాలన దినోత్సవం

దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.
సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రజా పాలన దినోత్సవం కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి.
జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతాం.
జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రగతి నివేదిక చదివిన మంత్రి.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లాను అన్ని రంగాలలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిల్పడానికి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి ,పోలీసు గౌరవ వందనం స్వీకరించారు,ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ముందుగా జిల్లా ప్రజలకు మంత్రి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్రం (హైదరాబాద్ స్టేట్) విలీనమైనదని తెలిపారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధానికి చేరువగా ఉన్న సంగారెడ్డి జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామిగా అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత గృహ విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, లాంటి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పి పరితోష్ పంకజ్ ,టి జి ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి డిఆర్ఓ పద్మజ రాణి, సంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య ,వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ సమైక్య దినోత్సవం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జాతీయ సమైక్య దినోత్సవం సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జాతీయ జెండాను ఎగరవేశారు కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు,మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ సమైక్య దినోత్సవం ప్రజలను విడదీయడం కోసం కాదు కలిసి ఉంచడం కోసం అందుకే దీన్ని మనం జాతీయ సమైక్యత దినోత్సవంగా పిలుస్తాం రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ ,24 గంటల విద్యుత్ ఇవ్వన్ని ప్రజలకు ఉపయోగపడుతున్నవుడు అదే నిజమైన సమైక్యత ఉత్సవం... కెసిఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ ఉంది.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, హకీమ్, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ లు బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, నాయకులు డా.శ్రీహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండు,చింత సాయినాథ్ ,పట్టణ ఆర్ వెంకటేశ్వర్లు,కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కార్యదర్శి వీరేశం, మాజీ కౌన్సిలర్ లు విష్ణు , జలంధర్, యువత అధ్యక్షులు వాజిత్, పరుశురాం నాయక్, కో ఆప్షన్ షకీల్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆదేశానుసారం బీజేవైఎం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు హంగు ఆర్భాటాలకు చోటు లేకుండా పదిమందిని రక్షించే కార్యక్రమాన్ని నిర్వహిస్తే అనారోగ్యంగా ఉండే వారికి రక్తాన్ని అందించే వారి మోతామని ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సింహ రెడ్, పవన్ డి,సీనియర్ నాయకులు రాములు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు నరేన్ జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రసాద్ యాదవ్ %ఆ% సాయి తేజ, బీజేవైఎం సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అరవింద పటేల్,ప్రశాంత్,కార్యదర్శులు భూమయ్య, శంషాబాద్ రాజు మండల అధ్యక్షులు వాసు,విజయ్, ఆదిత్య వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# అధికారుల తీరు మారాలి...

అధికారం ఎవరికి శాశ్వతం కాదు... అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం ౹- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.
కలెక్టర్ అలా మాట్లాడడం బాధ కలిగించింది ౹- ఎమ్మెల్యే మాణిక్ రావు.
అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు... వారికి మంచిది కాదు ... ప్రభుత్వాలు మారుతుంటాయి...ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై అదనపు కలెక్టర్ ను కలసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్,మాణిక్ రావు,మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్,చింత ప్రభాకర్ మాటాడుతూ ప్రజలకు అత్యవసరమైన సమస్యలు గుర్తించి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేశాం. అభివృద్ధి అడ్డుకునేలా గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రద్దు చేశారు గత ప్రభుత్వంలో మంజూరు అయినా పనులు ప్రారంభించి , నియోజకవర్గానికి ఎన్ని కోట్ల నిధులు తీసుకొచ్చినా స్వాగతిస్తాం సహకరిస్తాం సంగారెడ్డి, సదాశివపేట ఎస్ డీ ఎఫ్ నిధులు సంగారెడ్డి, సదాశివపేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఏం ఆర్ఆర్ గ్రాంట్, ధోబీ ఘాట్, మినీ హజ్ హౌస్ రూ.2 కోట్ల నిధులు, ఎంపీపీ బిల్డింగ్ పెండింగ్ రూ.85 లక్షలు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు బేగంపేటలో ఫిషరీస్ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించాలని కోరారు సంగారెడ్డి సదాశివపేట మున్సిపల్ లో పెండింగ్ లో ఉన్న వెజ్ నాన్ వెజ్ బిల్డింగ్ ను పూర్తి చేయాలని కోరారు సంగారెడ్డి బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించింది నాణ్యతగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలి పలుమార్లు నియోజకవర్గ సమస్యలపై వినతులు ఇచ్చిన ఉపయోగంగా లేదు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో కాంగ్రెస్ నేతలు ఏకపక్షంగా మంజూరు చేసుకోవడానికి అధికారులు ఏకపక్షంగా సహకరిస్తున్నారు... బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు ఉన్న చోట ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తున్నారు ...

కలెక్టర్ పై ఎమ్మెల్యే మాణిక్ రావు అసంతృప్తి...

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారి తీరుపై జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తీవ్ర అసంతృప్తి ప్రజలు ఎన్నుకున్న శాసన సభ్యునికి అవమానపరిచే విధంగా కలెక్టర్ మాట్లాడడం బాధాకరం అని వాపోయారు ఎమ్మెల్యేకు పూర్తిగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అర్హత ఉంటుంది ప్రతిపక్షంలో ఉన్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి 40 శాతం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని ఆదేశాలు ఇస్తే కలెక్టర్ ప్రావీణ్య పట్టింపు లేని సమాధానాలు చెప్పన్నారని అన్నారు ఎక్కడైనా 40 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని జీవో ఉందా అని కలెక్టర్ ప్రావీణ్య ఎదురు ప్రశ్నించడంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా ఇంచార్జ్ మంత్రి చెప్పినా కానీ కలెక్టర్ లెక్క చేయకపోవడం ఏంటని అన్నారు నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది,ఇందిరమ్మ కమిటీలు వేసి ఇందిరమ్మ ఇళ్లు మొత్తం కాంగ్రెస్ నాయకులకే ఇస్తున్నారు వారికి అధికారులు మద్దతు ఇస్తున్నారు అధికారులు తీరు మార్చుకోవాలని సూచించారు కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సాయి కుమార్, కొండల్ రెడ్డి, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, విష్ణు తదితరులు ఉన్నారు.

# చలో జి.ఎం కార్యాలయం పోస్టర్ ల ఆవిష్కరణ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 17:**మందమర్రి ఏరియాలోని కేకే 5 గని పైన బుధవారం ఏ.ఐ.టి.యూ.సి ఆధ్వర్యంలో చలో జి. ఎం ఆఫీస్ పోస్టర్లను ఏ.ఐ.టి.యూ.సి సెంట్రల్ సెక్రెటరీ ఎండి అక్బర్ అలీ, బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 19న మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. 2024 - 2025 వ ఆర్థిక సంవత్సరానికి వచ్చిన నికర లాభాలను ప్రకటించి లాభాల్లో వాటా 35 శాతం ఇవ్వాలన్నారు. గత స్ట్రక్చర్ మీటింగ్ కార్పొరేట్ స్థాయిలో జరిగినటువంటి ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. కార్మికుల సొంతింటి కల, పెర్క్స్ పై ఇన్కంటాక్స్ యాజమాన్యమే చెల్లించాలని తదితర డిమాండ్లపై సర్క్యులర్ విడుదల చేయాలని, సింగరేణి యాజమాన్యం సర్కార్ తో ఐ.ఎన్.టి.యూ.సి మిలాకత్ కార్మికుల సమస్యలను నిర్వీర్యం చేయనికి జరుగుతున్న కుట్రను కార్మిక వర్గం సమయతమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథని సుదర్శన, బ్రాంచ్ సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఆర్ కె పి వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఏరియా నాయకులు ఎగ్గేటి రాజేశ్వరరావు, పిట్ నాయకులు సట్ల కొండయ్య, ఊరుకొండ శ్రీకాంత్, పిట్ సహాయ కార్యదర్శి ప్రేమ్ లాల్, సంతు, హేమ చందు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం 48 గంటల నిరాహార దీక్ష అరెస్టు చేసి దీక్షను భగ్నం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/న్యాయవాదుల రక్షణ చట్టం డిమాండ్ చేస్తూ సంగారెడ్డి భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన 48 గంటల నిరాహార దీక్ష శిబిరం స్థానిక కోర్టు ఎదురుగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు న్యాయవాదులు ర్యాలీగా వెళ్లి స్థానిక జిల్లా పరిషత్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు దీక్షలో విష్ణువర్ధన్ రెడ్డి పూలమాలవేసి తిలకం దిద్ది భార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,హనుమత్ రెడ్డి ప్రారంభించారు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం పొందే వరకు విరమించేది లేదని అందుకోసం 48 గంటల నిరాహార దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. దీక్ష శిబిరంలో పలు భార్ అసోసియేషన్ అధ్యక్షులు మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, మహబూబ్ నగర్ భార్ అధ్యక్షులు అనంతరెడ్డి. చేవెళ్ల అధ్యక్షులు జి శ్రీనివాస్ రెడ్డి తో పాటు సంగారెడ్డి భార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేష్ ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు మల్లేశం, టీ శ్రీనివాస్, జె శ్రీకాంత్,మంజుల రెడ్డి, బుచ్చయ్య, సుభాష్ చందర్,మాణిక్ రెడ్డి, నరసింహ,రాములు, దత్తాత్రి, భాస్కర్ లతోపాటు సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు,కాగా సాయంత్రం 6 గంటలకు స్థానిక సిఐ నేతృత్వంలో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అరెస్టు చేసి దీక్షను భగ్నం చేశారు అరెస్ట్ అయిన వారిలో భూపాల్ రెడ్డి, మహేష్, కార్యవర్గ సభ్యులతో పాటు ఎం.కె నిజాముద్దీన్, సతీష్ రాజశేఖర్,వినోద్, నవాజులు,అంజనేయులు, బ్రహ్మచారి, అలిమొద్దీన్, రహీం, యాదగిరి రెడ్డి, మహేష్ ఉన్నారు

# యువత రక్తదానం చేయాలి, బిజెపి వేములవాడ రూరల్ అధ్యక్షుడు పరమేష్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం )** బుధవారం రోజున వేములవాడ రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినాన్ని పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను కోరుట్ల బస్టాండ్ లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. తదనంతరం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వేములవాడ రూరల్ మండలం నుండి సుమారు 30 మంది బిజెపి కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగా ఫలం ఈ తెలంగాణ, భూమికోసం, భుక్తి కోసం సాగించిన పోరాటంలో అనేకమంది అసువులు బాసారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతగా నిలిచే అరుదైన అవకాశం రక్తదానం, నేటి యువత రక్తదానం చేయడంలో ముందుంటారని తెలిపారు. దేశ ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా ఇలాంటి అద్భుత అవకాశాన్ని కల్పించిన చెన్నమనేని వికాస్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన రూరల్ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 19 డివిజన్ లో రాచరిక పాలన ముగిసి తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లోని జిపిఎస్ సంబాద్రి నగర్ పాఠశాలలో మరియు డివిజన్ లో జెండాను ఆవిష్కరించడం జరిగినది అనంతరం కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ మాట్లాడుతూ రైతాంగం కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జవాన్ నాగరాజు పాషా నర్సిరెడ్డి, భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య డివిజన్ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం లో రుక్మిణి స్కేల్స్ ప్రారంభోత్సవం

## రుక్మిణి స్కిల్స్ ప్రారంభించిన నిధి అగర్వాల్



**ఖమ్మం సెప్టెంబర్ 17 (ప్రజాబలం బ్యూరో)** ఖమ్మం భారతదేశంలో రుక్మిణి స్కిల్స్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం లో స్టోర్‌ను నిధి అగర్వాల్ చేతుల ద్వారా ప్రారంభించబడింది రుక్మిణి స్కిల్స్ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది ఖమ్మం స్టోర్ ను సెప్టెంబర్ 17 ఉదయం ప్రముఖ నటీమణి మిస్ నిధి అగర్వాల్ ప్రారంభించారు ఈ స్టోర్ లగ్జరీ మరియు సంపదకు ప్రతీకగా ఉంది మీరు ఈ స్టోర్ మీ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది హీరోయిన్ తో పాటు తుమ్మల యుగేందర్ ఖమ్మం కార్పొరేషన్ చైర్మన్ నీరజ ప్రారంభోత్సవ వేడుక హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన బట్టలు అందించి ప్రజల మన్నలను పొందాలని అన్నారు ప్రజలు షాపింగ్ చేసి ఆనందాన్ని ఆస్వాదించండి అని కోరారు








**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** బుధవారం నాడు డిస్ట్రిక్ లెవెల్ రాజకీయ పార్టీలతో డిస్ట్రిక్ ఎలక్షన్ ఆఫీసర్ ఆదేశంతో అబిడ్స్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ సర్కెల్ 14 ఈఆర్ఓ జీ.ఉమాప్రకాష్ నేతృత్వంలో ఓటర్ లిస్ట్ లకు సంబంధించి సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎండీ ఈఫ్తకార్ అలీ ,షాఎండీ ఆరీఫ్,జాహంగీర్ ,శ్రీకాంత్ యాదవ్ ఇతర పార్టీప్రతినిధులుగా కళ్యాణీ సందేశ్ కూమార్, కేడీ దీనేష్ తదితరులు పాల్గోన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**విశ్వకర్మ భగవాన్ సృజనాత్మకతకు ప్రతీక : మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

**ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంది: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.**

**శిల్పులు సమాజ నిర్మాణానికి మూల స్తంభాలు: టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా, దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహోన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గారి యజ్ఞ మహోత్సవం ( జయంతి ) వేడుకలను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కలిసి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి యజ్ఞ మహోత్సవం లో పాల్గొన్నారు,ఈ సందర్భముగా మంత్రి మాట్లాడారు విశ్వకర్మ భగవాన్ మనకు సృజనాత్మకత, శిల్పకళ, కర్మనిష్ఠకు ప్రతీక. ఇంజనీర్లు, కళాకారులకు ఈ రోజు ప్రత్యేక మైన రోజు . భగవాన్ విశ్వకర్మను సృష్టికి మొదటి శిల్పి ,వాస్తుశిల్పిగా భావిస్తారు. నిర్మాణం, వాస్తుశిల్పం, శిల్పకళ, సాంకేతిక నైపుణ్యాల దేవుడిగా పరిగణిస్తారని తెలిపారు,విశ్వకర్మ పూజ రోజును శిల్పులు, ఇంజనీర్లు, కళాకారులు సాంకేతిక రంగంలో పనిచేసే వ్యక్తులకు ప్రత్యేకంగా భావిస్తారు. విశ్వకర్మ జయంతి రోజున ఫ్యాక్టరీలు, వర్క్ షాపులు , పరిశ్రమల్లో వడ్రంగి నుంచి స్వర్ణకారుడు, కమ్మరి, మేస్త్రి, శిల్పి, పూజలు చేస్తారు. ఆయన సృష్టించిన దివ్య నిర్మాణాలు, శిల్పాలు మనకు మార్గదర్శకాలు. కార్మికులు, శిల్పులు, వృత్తిదారులు విశ్వకర్మ సంప్రదాయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి వృత్తిదారునికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించడానికి కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాల ద్వారా విశ్వకర్మ వర్గాల అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తుంది మంత్రి పేర్కొన్నారు,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ %-% “విశ్వకర్మ జయంతి అనేది వృత్తిదారుల, శిల్పకారుల పండుగ. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత విలువైనది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు,ప్రతి ఇంటి, ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంటుంది. అలాంటి వృత్తిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.యువతలో నైపుణ్యాభివృద్ధి నిపెంపొందించుకోవాలని ,వృత్తులను గౌరవించుకోవాలి. విశ్వకర్మ ఆత్మవిశ్వాసం, అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు,టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం శిల్పులు, కార్మికులు, కూలీలు, సాంకేతిక రంగంలో పని చేసే వారు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు,విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పులు, కళాకారులు సమాజ నిర్మాణానికి మూలస్తంభాలు. వారికి అవసరమైన సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం. విశ్వకర్మ జయంతి స్ఫూర్తితో అందరూ కృషి, నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ,మాధురి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగదీష్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య ,ప్రజా ప్రతినిధులు, అధికారులు ,విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

# మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబాలు: స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

## మహిళా ఆరోగ్య సురక్ష కోసం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక శిబిరాలు

ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 17:స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్



"మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబాలు" అనే లక్ష్యంతో, కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. ఈ రోజు భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా దేశస్థాయిలో ప్రారంభమైన అనంతరం, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమంలో డి సి ఎచ్ ఎస్ శ్రీమతి సునీత , జి జి ఎచ్ సూపరిండెంట్ శ్రీమతి రాధ, ఆల్వాల్ మున్సిపల్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం అధికారులు, స్పెషలిస్ట్ వైద్యులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు కూడా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఆల్వాల్ PHC వైద్యాధికారి డా. శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా, సిబ్బంది డా. సుప్రియ, డా. అనెగ్, డా. శైలజ తదితరులు సమన్వయం చేశారు.



జిల్లా వ్యాప్తంగా 121 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి. రోజుకు 11 శిబిరాలు జరుగుతాయి. ఇవి ఏరియా హాస్పిటల్ (1), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (3), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (12), అర్బన్ హెల్త్ సెంటర్లు (28) లో నిర్వహించబడతాయి.

శిబిరాల్లో అందించే సేవలు:

గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ %ఆ% కౌన్సిలింగ్

ప్రసూతి, గైనకాలజీ, చిన్నపిల్లల, నేత్ర, దంత, చర్మ, ఈఎన్?టి, సైకియాట్రీ నిపుణుల వైద్య సేవలు

బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి, హిమోగ్లోబిన్ సమస్యలపై పరీక్షలు %ఆ% సలహాలు

అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫరల్ సదుపాయం

రక్తహీనత నివారణ, పోషకాహారంపై అవగాహన

బలహీనంగా ఉన్న పిల్లలకు ప్రత్యేక చికిత్స %ఆ% మార్గనిర్దేశం

కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు

మానసిక ఆరోగ్య నిపుణులచే ప్రత్యేక కౌన్సిలింగ్

# దంచి కొట్టిన వాన నీట మునిగిన పంటలు దిక్కు తోచని స్థితిలో రైతన్నలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు, తమ కళ్ళ ముందు పూర్తిగా నీట మునిగిపోవడంతో, రైతన్నలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు, పంటల సాగు కోసం ఆయా గ్రామాల రైతులు, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి, పలు రకాల పంటలను సాగు చేశారు, తాము ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు, చేతికి వచ్చే దశలో, గత 15, రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో, తమ పంటలు పూర్తిగా నీట మునిగిపోవడమే కాకుండా, తీవ్ర నష్టం వాటిల్లిందని, పుల్కల్ గ్రామానికి చెందిన, కల్లపల్లి బుచ్చం, పెద్ద గొల్ల రాములు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అటు పంట సాగు కోసం తెచ్చిన అప్పులు పెరిగిపోవడమే కాకుండా, ఇటు సాగు చేసిన పంట చేతికి రాకపోవడంతో, రైతులు ఉక్కిరిబిక్కిరి పడుతున్నారు , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పంటలు నష్టపోయిన రైతులను వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను గుర్తించి, తమకు పంట నష్టపరిహారం అందేలా చూడాలని వారు అధికారులను కోరుతున్నారు......





## నేటి యువత పెరియార్ రామస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి. జింక శ్రీధర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** పెరియార్ రామస్వామి నాయకర్ 146 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని బహుజన సేన ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద పెరియార్ రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజనసేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న నిచ్చెన మెట్ల వ్యవస్థపై అలుపెరుగని పోరాటం చేసిన పేరియర్ రామస్వామిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, దేశ మూలవాసులందరూ హేతువాద జ్ఞానంతో శాస్త్రీయంగా ఆలోచిస్తూ, సమాజంలో నేటికీ ఉన్న అసమానతలపై పెరియార్ రామస్వామి స్ఫూర్తితో సామాజిక సమానత్వం కోసం పోరాడాలని, ద్రావిడ సంస్కృతిని కనుమరుగు చేయాలనే బ్రాహ్మణ మనువాద కుట్రలను తరిమికొట్టాలని, నూటికి 90% ఉన్న శూద్ర వర్గాలను కులం అనే వలతో బందిగా చేసి బహుజన రాజ్యాధికారం రాకుండా చేస్తున్న మత రాజకీయాలని కూకటి వేళ్ళతో పెక్కిలించి మానవత భారతదేశాన్ని నిర్మించుకోవడం కోసం యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజనసేన ఆర్గనైజేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు నేదూరి శ్రీకాంత్, లక్కే దినకర్, మల్లారం హరీష్, లక్కే ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మోడీ 75 వ జన్మదిన వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బీజేపీ నాయకులు జంట కోడెల మొక్కు చెల్లించి, స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి రక్తదాన శిబిరంలో వేములవాడ పట్టణం నుండి 25 మందికి పైగా యువకులు రక్తదానం చేయడం జరిగింది.

అలాగే రాజన్న ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం యాచకులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కలియుగ శివాజీ హిందూ బంధువుడు ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్న నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో భారతదేశ అభివృద్ధికి సేవలందించాలని రాజన్నని వేడుకోవడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, బూత్ అధ్యక్షులు, బిజెపి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరవీరుల స్తూపం వద్ద కళాకారుల నివాళులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కళాకారులు తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం టి యు ఎఫ్ నాయకులకు, ఉద్యమ కళాకారులకు, సభ్యులందరికీ టి యు ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ముడికే తిరుపతి, మత్త కనకయ్య, ఎర్రం దేవయ్య, మామిళ్ల సత్తయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి.

## బోయినపల్లి మండల సిపిఎం కన్వీనర్ గురజాల శ్రీధర్ డిమాండ్.




**బోయినపల్లి, ( ప్రజాబలం ),** బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లోని 23 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసి, వీధుల పరిశుభ్రత, వీధిలైట్ల వ్యవస్థ, మురుగు కాల్వల పరిశుభ్రత, అలాగే చెరువు గట్ల ప్రాంతంలో మహిళా మణులు బతుకమ్ములు ఆడే ప్రాంతంలో పరిశుభ్రత, రోడ్ల పరిశుభ్రత కొరకై గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ప్రభుత్వంతో మాట్లాడి గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసి బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రజలకు గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పండుగ వాతావరణం నెలకొల్పే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులకు, గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, అలాగే గ్రామాలను క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించి, పర్యవేక్షించాలని కోరుతూ బోయినపల్లి మండల సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా బోయినపల్లి ఎంపీడీవో కు విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జెండా ఎగరవేసిన వార్డెన్ తుల్జారాం గౌడ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 17( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మండల పరిధిలోని సిరిపురం బాలుర వసతి గృహం హాస్టల్ వార్డెన్ తుల్జారామ్ గౌడ్ జండా ఎగరవేయడం జరిగింది మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వాన్ని రజాకర్ల దౌర్జన్యాన్ని భారత తొలి హోంశాఖ మంత్రులు ఉప్పుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఆపరేషన్ పోలో నిజాం మెడల్ వంచి నాటి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి కలిగించిన రోజు ఇది ఎందరో పోరాట పనుల త్యాగాల ఫలితమే మనము ఈరోజు స్వేచ్ఛాయితంగా వాయువును పీల్చుకుంటున్నాం అని సాంఘిక సంక్షేమ అధికారి తుల్జారామ్ గౌడ్ తెలిపారు

# జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి .

## పాల్గొన్న కమిషనర్ ఆర్ వి కర్ణన్, అధికారులు, ఉద్యోగులు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**జాతీయ ఆవిష్కరణ అనంతరం జీహెచ్ఎంసీ ఉద్యోగులను ఉద్దేశించి మేయర్ ప్రజాపాలన దినోత్సవ ప్రసంగం

మేయర్ గారి కామెంట్స్

77 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం రాజరిక, నిరంకుశ పాలనకు విముక్తి పలికి ప్రజా పాలనకు అడుగులు వేసుకుంది.

ఆ నాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు నివాళులు

సంక్షేమ పథకాల అమలులో ప్రజా ప్రభుత్వం దేశంలోనే తన ప్రత్యేకతను చాటుకుంటుంది.

ఒక్క హైదరాబాద్ నగరంలో 50 వేలకు పైగా రేషన్ కార్డులను ప్రభుత్వం పేద కుటుంబాలకు అందజేసింది.

రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాద్ మహా నగర బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది.

నగరంలో పౌర సదుపాయాల పెంపుకు ప్రాధాన్యతనిస్తున్నాం.

మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ ప్రక్షాళన, హెచ్ %-%సిటీ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ ప్రపంచంలోనే మేటి నగరంగా మారనుంది.

నగర అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, ఉద్యోగులు,సహకారం

# మేయర్ కృషితో... బస్తీకి రానున్న బడి.

## నెరవేరనున్న దశాబ్దాల బస్తీ ప్రజల కల ప్రజల హర్షాతిరేకాలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, సెప్టెంబర్ 17, 2025: బంజారాహిల్స్ డివిజన్ లోని శ్రీ రామ్ నగర్ కాలనీ బస్తీలో 7 వేలకు పైగా ప్రజలు నివసిస్తుంటారు.

ఇప్పటివరకూ ఇక్కడ స్కూలు లేదు.

బస్తీ ప్రజలు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి గతంలో తీసుకువచ్చారు.

ఈ విషయంపై విద్యా శాఖ అధికారుల దృష్టికి మేయర్ తీసుకెళ్లగా స్థలం లేకపోవడంతో పాఠశాల ను ఏర్పాటు చేయలేకపోతున్నామని అధికారులు తెలిపారు.

పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తుచేసుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాఠశాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించేందుకు అధికారులతో పలు దఫాలుగా చర్చించారు.

ఈ క్రమంలోనే 4 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం 240 గజాలను కాలనీలో బడి భవన నిర్మాణానికి వీలుగా ఈ మధ్యనే గుర్తించారు.

బడి భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వీలుగా శ్రీరాం నగర్ కాలనీ వాసుల సమక్షంలో షేక్ పేట రెవెన్యూ అధికారులు

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యాశాఖకు భూమి అప్పగిస్తూ సంబంధిత పత్రాలను బుధవారం అందజేశారు. మరోవైపు ప్రాథమిక పాఠశాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా సమర్పించారు. త్వరలోనే కలెక్టర్ నిధులతో విద్యాశాఖకు అప్పగించిన స్థలంలో బడి భవనం నిర్మించనున్నారు.

బస్తీ ప్రజల హర్షం

శ్రీరామ్ నగర్ కాలనీ లో బడి కోసం దశాబ్దాలుగా అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిశాం.

బడి ఏర్పాటు కాలేదు. ఫలితంగా మా పిల్లలు చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేది. ప్రైవేట్ చదువులు భారం అయ్యాయి. కొందరూ చదువుకు దూరమయ్యారు. మేయర్ దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించారు.

బడి నిర్మాణానికి స్థల గుర్తింపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. త్వరలోనే మా కల సాకారం కానుంది. స్పందించిన మేయర్ కు మాకు కాలనీ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలు

# ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

## వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ ఆర్ వి కర్ణన్, అధికారులు, ఉద్యోగులు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, సెప్టెంబర్ 17, 2025:ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందనీ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.

బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం ఆమె వేడుకలకు హాజరైన అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు.

అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతం రాజరిక, నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది ప్రజా పాలనకు అడుగులు పడ్డాయన్నారు.

అందువల్లే ఈ రోజు ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటుందని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని మేయర్ అన్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 50 వేలకు పైగా రేషన్ కార్డులను పేద కుటుంబాలకు పంపిణీ ఇటీవలే చేసిందని చెప్పారు.

తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయలాంటి హైదరాబాద్ మహానగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత ఉన్నతంగా నిలపడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు.

మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ ప్రక్షాళన,హెచ్-సిటీ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ ప్రపంచంలోనే మేటి నగరంగా మారనుందని మేయర్ తెలిపారు.

కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ లు కే వేణు గోపాల్, గీతా రాధిక, సిసిపి శ్రీనివాస్ , చీఫ్ ఇంజనీర్ లు సహదేవ్ రత్నాకర్, నిత్యానంద్, విజిలెన్స్ ఎఎస్పీ సుదర్శన్ , డీఎస్పీ నరసింహా రెడ్డి, ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 17, 2025హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్ వి కర్ణన్ బుధవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చుడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి గోదాం లోపల ఉన్న వస్తువుల నిల్వ ఉన్న భద్రతా , స్థితిగతులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.

సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతను కూడా జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నిక సంఘం మార్గదర్శకాల మేరకు గోదాం వద్ద భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి.

## తంగళ్ళపల్లి మండలం రాళ్ల పేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన.

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.





**తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సూచించారు. బుధవారం రోజున తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామంలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. గ్రామంలో మొత్తం 57 మందికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్ చేశారు. బేస్మెంట్ లెవల్లో 10, గోడల దశలో పది, స్లాబ్ దశలో 20 ఇండ్లు ఉన్నాయని, 17 ఇల్లు వివిధ దశలో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తంగళ్ళపల్లి ఎంపీడీవో లక్ష్మీనారాయణ తీసుకెళ్లారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ అభినందించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసుకుని రానున్న పండుగకు గృహప్రవేశాలకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ఎంపీడీవో లక్ష్మీనారాయణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల విద్యాలయ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల 3 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** మైనార్టీ గురుకుల విద్యాలయ సంస్థల్లో గత 8 నుండి 9 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగస్తులకు 2025 జూన్ మాసంలో కేవలం 8 రోజుల వేతనం మాత్రమే ప్రభుత్వం చెల్లించడం జరిగినది. అప్పటినుండి నేటి వరకు దాదాపు మూడు నెలల వేతనాలు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించలేదు. ఉద్యోగులు సొసైటీ అధికారులను సంప్రదించగా పై అధికారులు ఈ సంవత్సరం మీ పేర్లు రెన్యువల్ చేయలేదు కావున కొంచెం జీతాలు చెల్లించడం ఆలస్యం అవుతుందని ఒక నెల గడిపారని, మరల రెండవ నెలలో గవర్నమెంట్ వద్ద బడ్జెట్ సరిపోవటం లేదని, మూడవ నెలలో జీతాలు ఏజెన్సీ వాళ్లకు పంపడం జరిగింది దాంతోపాటుగా ప్రభుత్వం ఒక జీవో జారీ చేయడం జరిగినది అందులో ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగికి పదివేల నుండి 13 వేల రూపాయల వరకు జీతాలు తగ్గించినట్లుగా జీవోలో ఉందని, గత మూడు మాసాలుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు తమ పిల్లలను పస్తులు ఉంచి, బయట నుంచి అప్పులు తెచ్చి కుటుంబాలను పోషించుకోవడం జరిగిందని, అప్పుల బాధలు దిగమింగుకొని ప్రతిరోజు విధిగా విధులకు హాజరవుతూ అన్ని పనులు సకాలంలో పూర్తి చేయడం జరిగిందని, ఒకవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, బస్సు చార్జీలు పెంచుతూ వస్తూ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు తగ్గిస్తే మేము ఎలా బ్రతికేది అని, అసలే అరకొర జీతాలతోటి ఇచ్చినప్పుడు తీసుకుంటూ విద్యాలయాల్లో పనిచేస్తున్న మూడు నెలలుగా జీతాలు లేక మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్టుగా, ఈ ప్రభుత్వం జారీ చేసిన జీవో మైనార్టీ విద్యాలయంలో పనిచేస్తున్న మాకు ఒక గుడిబండల తయారైందని, జీతాలు పెంచేలా జీవో ఉండాలి, టీచర్ల గౌరవాన్ని పెంచేలా ఉండాలి కానీ ఇది ఏ ప్రభుత్వంలో, ఏ సంవత్సరంలో లేని విధంగా ఉపాధ్యాయ వృత్తిని అవమానపరిచేలా జీవో వచ్చిందని, వెంటనే దీనిపై ప్రభుత్వం స్పందించి పాత పద్ధతిలో ఉద్యోగులకు జీతాలను చెల్లించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మైనార్టీ గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. పాత పద్ధతిలో వేతనాలు చెల్లించకపోతే, మైనార్టీ గురుకుల విద్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులంతా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# మణికొండలో బి.ఆర్.ఎస్ ద్వారా జాతీయ సమైక్యత దినోత్సవము.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 17 సెప్టెంబర్ 2025.** భారతదేశం ఆంగ్లేయుల పాలన యునైటెడ్ కింగ్‌డమ్ నుండి 15 ఆగస్టు 1947 రోజున భారత దేశంగా స్వాతంత్ర్య పొంది, చట్టం పరిధి 1947 ప్రకారం సార్వభౌమాధి కారాన్ని భారత రాజ్యాంగ సభకు బదిలీ చేయడం దరిమిలా భారత స్వాతంత్ర్య దినోత్సవం జరుపు కోవడం ఆనవాయితీ కాగా, అప్పటి హైదరాబాద్ రాష్ట్రం ప్రత్యేక సంస్థానముగా చెలామణి అవుతూ 17 సెప్టెంబర్ 1948 న భారత యూనియన్‌లో విలీనం అయిన శుభ సందర్భముగా అప్పటి నుండి స్వేచ్ఛా వాయువులు తీసుకుంటున్న తెలంగాణ ప్రజానీకం రాచరిక వ్యవస్థ నుండి ప్రజా స్వామ్య వ్యవస్థ లోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యత దినోత్సవముగా ప్రకటిస్తూ స్వాతంత్ర దినోత్సవం జరుపు కోవడం సంతోషకరంగా ఉన్నదని అందుకు గాను బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మణికొండ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, భాను చందర్, సుమనళిని, గోరుకంటి విఠల్, బాబు రావు, సుమన్, కందాడ ప్రవీణ్ కుమార్, మహేందర్, తిరుపతి, శివ, కృపాకర్, ఎల్లస్వామి, సురేఖ, మహేష్, దస్తగిరి తది తరులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు కలసి కట్టుగా మర్రిచెట్టు కూడలిలో మువ్వన్నెల జండా పండుగ జరుపు కోవడం జరిగినది.

## జిల్లా కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం
## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్17:** ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రజలకు తమ వంతు సేవ అందిస్తూనే, తమ గౌరవాన్ని కాపాడుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ వేడుకలలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.



బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికి తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు తాము చేయగలిగినంత సేవలు అందించాలని కలెక్టరు సూచించారు. నీతి నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తూ తమ గౌరవాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ గీతానికి గౌరవ వందనం చేసారు. ముందుగా జిల్లా కలెక్టరు, డిసిపి లు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ ఎక్స్ రోడ్స్‌లో నమో సంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్(ప్రజాబలం ప్రతినిధి ) సెప్టెంబర్ 17:** మన ప్రియమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని నమో సంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ఎక్స్ రోడ్స్ వద్ద ఘనంగా స్వీట్లు పండ్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజలు గుమికూడి “జై మోదీ జీ”, “లాంగ్ లివ్ మోదీ జీ” అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ నమో సంఘ్ తెలంగాణ టీమ్ నిర్వహించింది. ప్రధాన అతిథులుగా బి. శ్రీకాంత్ లాల్ (నమో సంఘ్ తెలంగాణ అధ్యక్షుడు), రామ్‌కుమార్ పారిక్, రాజమౌళి, వర్మ , నాగరాజ్, రమేశ్, ఘనశ్యామ్, రాకేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి భారీ ర్యాలీ

## ప్రజలు, యువకులు పరిశుధ్యంలో భాగస్వామ్యులు కావాలి
## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛత హీ సేవ మెగా ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఈ నెల 17 నేటి నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలను, భాగస్వామ్యం చేస్తూ పురాతన ఇనోవేటివ్ దేవాలయాలను, స్థలాలను క్లీన్ చేస్తామని ఇందుకు అందరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి జమ్మికుంట మున్సిపాలిటీని క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎస్సై సతీష్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు మెప్మా అర్పిలు, పారిశుధ్య కార్మికులు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 17** జమ్మికుంట మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏవో రాజ శేఖర్ రెడ్డి, టిపిబివో దీపిక, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందం,సి ఆ భాస్కర్, శ్రీనివాస్, ఈఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వోడితల ప్రణవ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 17** జమ్మికుంట పట్టణంలో కొత్తపెల్లిలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన రాంపెల్లి వెంకటలక్ష్మి కుటుంబాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితలప్రణవ్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి వెంట దేశిని కోటి, పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ పథకాల అనిల్ ప్రవీణ్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీసు అధికారుల సేవలు అభినందనీయం.. సీఐ నర్సింహా రాజు




**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 17:** బాలానగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మంగళవారం బదిలీపై వెళ్లిన పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయినా అధికారులను బాలానగర్ సీఐ నర్సింహా రాజు, డిఐ సక్రమ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఇందులో బాలానగర్ డిఐ నాగిరెడ్డి, ఎస్ఐ సరళ, వెంకటేశం, ఏఎస్ఐ ప్రభాకర్, నర్సింహులు, హెచ్సీ హరి కిషన్, ప్రసాద్, హెూమ్ గార్డ్స్ రామ రావు, శ్రీనివాస్ రెడ్డి, యాదప్ప లను ఘనంగా షాల్వా తో సన్మానించిన వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన అధికారుల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం బాలానగర్ డిఐగా విధులు నిర్వహించిన నాగిరెడ్డి మాట్లాడుతూ మనం చేసే పని కావచ్చు లేదా విధులు కావచ్చు ప్రజల అభిప్రాయమే పోలీసులకు ప్రామాణికమన్నారు. ప్రజలకు సేవలు అందించడం వారితో మమేకమై చట్టబద్ధంగా ముందుకెళ్లడం ముఖ్యమన్నారు. దుండిగల్ ఎస్ఐగా బదిలీ అయిన సరళ మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ లో నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, వినోద్ కుమార్, ఏఎస్ఐలు హనుమయ్య, హెచ్సీలు, పీసీలు, మహిళా పీసీలు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్. కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు నగేష్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2008 వరకు నిర్వహించనున్న 8వ జాతీయ పోషణ మాస ప్రారంభం, ప్రధానమంత్రి మాతృవందన పథకం ను దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమం లో పాల్గొని, అనంతరం వైద్యారోగ్య క్యాంపులను జిల్లా కేంద్రం లోని %ఖూఎజ% లో బుధవారం పార్లమెంట్ సభ్యులు నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా లాంఛనంగా ప్రారంభించారు .

ఈ సందర్భంగా ఎంపి, కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నుండి 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకు

ఆరోగ్యకరమైన మహిళా, ఆరోగ్యకరమైన కుటుంబం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో మహిళలు పాల్గొని అవగాహన కల్పించుకోవాలని దేశవ్యాప్తంగా నిర్వహించబోయే ఈ అభియాన్ ద్వారా భారతదేశ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చేందుకు కృషి చేయబడుతోందని, ఈ కార్యక్రమంలో భాగంగా:

వైద్య ఆరోగ్య శిబిరాలు

8వ జాతీయ పోషణ మాస ప్రారంభం

ప్రధానమంత్రి మాతృవందన పథకం క్రింద ప్రసూతి ప్రయోజనాల పంపిణీ

కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోడీ గారు ప్రారంభించారు.

15 రోజుల పాటు నిర్వహించే ప్రధాన కార్యక్రమాలు:

వైద్య సేవలు:

ప్రసూతి వైద్య నిపుణుల ద్వారా సేవలు నేత్ర, చెవి-ముక్కు-గొంతు, దంత, చర్మ మరియు మానసిక వైద్యుల సేవలు

మహిళ %ద% శిశు సంరక్షణ సేవలు

గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రత్యేక సేవలు:

ABHA కార్డు నమోదు (మునుపు పొందని వారికి)

నిక్షయ్ మిత్ర వాలంటీర్ గా నమోదు (క్షయ వ్యాధి సహాయార్థం)

రక్తదానం శిబిరాలు

రక్తపోటు, చక్కెర, రక్తహీనత పరీక్షలు, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్, లేబి పరీక్షలు, సికిల్ సెల్ పరీక్షలు కార్డుల పంపిణీ

స్వచ్ఛత – పోషణ – అవగాహన:

కిశోర బాలికల కోసం:

రుతుస్రావ శుభ్రతపై అవగాహన

పోషకాహారంపై కౌన్సిలింగ్

ఊబకాయం నివారణ కోసం:

10% చక్కెర వంట నూనె వినియోగాన్ని తగ్గించడం

స్వయం సహాయక బృందాలు, స్థానిక సంస్థల ద్వారా అవగాహన

ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా, ప్రతి కుటుంబం శక్తివంతంగా ఉండేలా చేయడమే ముఖ్య ఉద్దేశమని, అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఉపయోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా తోసమావేశం




తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి సమావేశం నిర్వహించారు

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ జిల్లా పర్యటన సందర్భంగా, ఆయన ఆదిలాబాద్ జిల్లా క్రైస్తవ సంఘం అధికారులు పాస్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, పాస్టర్లు క్రైస్తవ స్మశానవాటికకు భూమి, బీసీ-సీ కుల ధృవీకరణ పత్రం క్రైస్తవ కమ్యూనిటీ హాల్ వంటి వారి సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా, చైర్మన్ జిల్లా కలెక్టర్ లు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యామల దేవి, మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ కలీం అహ్మద్ , ఫాస్టర్లు, తదితరులు ఉన్నారు.

## వేములవాడలో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మరియు భగవంతురావు నగర్ లోని సంఘ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జయంతి సందర్భంగా ఘనంగా పూజలను, యజ్ఞ గుండాల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడు జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ దేవతల, వాస్తు శిల్పి, సకల చరాచర సృష్టికి మూల కారకుడు విశ్వకర్మ భగవానుడు జయంతి ని జరుపుకోవడం సంతోషకరమని, ఈ విశ్వకర్మ నుంచి ఐదు ప్రధాన వృత్తులు ఇనుము, కర్ర, ఇత్తడి, వెండి, బంగారు వృత్తులు ఉద్భవించాయని పురాణాలు చెబుతున్నాయని నరేందర్ అన్నారు.

విశ్వకర్మ భగవానుడు జయంతి కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణులే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం జయంతిని ఘనంగా నిర్వహిస్తారని, కర్మాగారాల్లో, పరిశ్రమలలో, పనిముట్లను, ఆయుధాలను విశ్వకర్మ భగవానుడు ముందుంచి పూజిస్తారని నరేందర్ తెలిపారు.

దేవతలకు ఆయుధాలను, ఆకాశంలో విహరించుటకు పుష్పక విమానాన్ని తయారు చేయడమే కాకుండా, విష్ణుమూర్తికి సుదర్శన చక్రం విశ్వకర్మ కళా నైపుణ్యానికి ఒక ఉదాహరణ అని, దేవతల కోరిక మేరకు నాలుగు యుగాలలో, ద్వారకా నగరాన్ని, హస్తినపురాన్ని, స్వర్గలోకాన్ని, సువర్ణ లంకను, ఇంద్ర ప్రస్థానాన్ని నిర్మించాలని నరేందర్ తెలిపారు.

బ్రహ్మదేవుడు సృష్టి ఆలోచనకు అనుగుణంగా విశ్వాన్ని నిర్మించిన భగవాన్ విశ్వకర్మ జయంతి రోజున వ్యాపారం, శుభకార్యాలు ప్రారంభించడం వల్ల అనేక శుభాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. విశ్వకర్మ భగవానుడి విశిష్టత లోకానికి సృష్టి కర్త, ఐదు ముఖాల నుండి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ, పంచ బ్రహ్మలు ఉద్భవించారని, ఒక్కో ముఖంలో ఒక వృత్తి చొప్పున పంచ వృత్తులు కలిగి ఉన్నారని పురాణాలు చెబుతున్నాయని నరేందర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో గిన్నెల శ్రీనివాస్, చందనం శ్రీను, పొలాస ఆదినారాయణ, మేడారం రవీందర్, పొలాస శంకరయ్య, చందనం శీను, శివ ప్రసాద్, కనపర్తి సత్తయ్య, హనుమాన్లు, జ్ఞానేశ్వర్, దేవనాచారి, చందనం ప్రసాద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.



**సెప్టెంబర్ 17, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రధాన అతిథిగా హాజరయ్యారు.

ముందుగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు.

అనంతరం భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛోత్సవ్ – పక్షోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు.

వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**సెప్టెంబర్ 17, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి** ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు.

బుధవారం సోన్ మండలం కద్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.



**సెప్టెంబర్ 17, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి** కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం విశ్వకర్మ జయంతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మర్పల్లి లో తెలంగాణ విమోచన దినోత్సవం జెండా ఎగర వేసిన మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు జంగం జైపాల్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 17( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా** :మర్పల్లి /మండలం అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండలం కేంద్రం లొ జాతీయ పథకం ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలు వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వాన్ని రజాకర్ల దౌర్జన్యాన్ని భారత తొలి హోంశాఖ మంత్రులు ఉప్పుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఆపరేషన్ పోలో నిజాం మెడల్ వంచి నాటి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి కలిగించిన రోజు ఇది ఎందరో పోరాట పనుల త్యాగాల ఫలితమే మనము ఈరోజు స్వేచ్ఛాయితంగా వాయువును పీల్చుకుంటున్నాం అని అనరు అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ అస్పత్రి లొ రోగులకు పండ్లు బ్రేడ్, బిస్కెట్ లు నాయకులు కార్యకర్తలు కలిసి పంపిని చేశారు ఈకార్యక్రమంలో నాయకులు బలరాం గౌడ్,యాదవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మన్, మండలం ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కూమర్, జంగం జైపాల్, మైపాల్ రెడ్డి, మహిళా నాయకులు మహేశ్వరీ, అనపూర్ణ, మురలీధర్ రెడ్డి,మలేష్, సంగమేశ్వర్, ఆనందం, లక్కీరామ్ సునీల్ నాయక్, గోపాల్ గణేష్, గణేష్, సంగమేశ్వర్, శేఖర్, నాగన్న,శుభాష్ తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ



**బంజారా హిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )** సెప్టెంబర్ 17: తెలంగాణ రాజకీయాల్లోకి కొత్త పార్టీ ప్రవేశించింది. బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారమే లక్ష్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కొత్త పార్టీని ప్రకటించారు. బుధవారం హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్‌లో జరిగిన సభలో పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP)లిగా ఆవిష్కరించారు.

బీసీల ఆత్మగౌరవమే పార్టీ ప్రధాన ఎజెండా అని మల్లన్న స్పష్టం చేశారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీలకు రాజకీయాధికారాన్ని సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.జెండా ఆవిష్కరణ:పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగులతో రూపొందించారు. పిడికిలి, కార్మిక చక్రం, వరి కంకులు జెండాపై ప్రతిబింబించగా, ఆత్మగౌరవం అధికారం వాటా అనే నినాదాలు పొందుపరిచారు. బీసీ మేధావి నారా గోని చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు.

మల్లన్న వ్యాఖ్యలు:

ఇకపై బీఫాం అడుక్కునే పరిస్థితి లేదు. అసెంబ్లీ మెట్లు ఎక్కని కులాలను అసెంబ్లీ లో కూర్చోబెడతాం. బీసీల కోసం పోరాడకపోతే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తాను" అని మల్లన్న అన్నారు. పార్టీ ప్రకటనను పెరియార్ జయంతి, విశ్వకర్మ జయంతి రోజున చేపట్టడం వెనక ప్రత్యేక ఉద్దేశ్యం ఉందని చెప్పారు.

విశేషాలు:సభలో పార్టీ అధికారిక వెబ్‌సైట్‌ను యాదగిరి ముదిరాజ్ ఆవిష్కరించారు. దేశంలో తొలిసారిగా పార్టీ అధికార ప్రతినిధిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)ని నియమించినట్లు మల్లన్న ప్రకటించడం విశేషం. తెలంగాణ రాజకీయాల్లో %ఱ్రా% కొత్త చర్చలకు దారితీస్తుందనడంలో సందేహం లేదు.

# ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి వైద్య శిబిరం





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** అందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో ఈరోజు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ, డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు, రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ లింగరాజు, అడిషనల్ డైరెక్టర్ హోమియోపతి (ఆర్ డి డి ) డాక్టర్ రవి నాయక్ ఆదేశాలతో బుధవారం, అందోల్ మండలం అల్మయ పేట గ్రామంలో, ఆయుష్ గ్రామ ప్రోగ్రాం లో విభాగంగా, హైదరాబాద్( జె ఎస్ పి ఎస్ ) ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల బృందంలో భాగంగా, (పి ఆర్ ఓ పి ) డాక్టర్ రజనీ చందర్, డాక్టర్ నందకిషోర్, డాక్టర్ సీత, డాక్టర్ బాజీ, క్యాంపు ఇన్చార్జి నర్మదా సిండే, మరియు పారామెడికల్ సిబ్బంది, మెడికల్ క్యాంపులో భాగంగా, (ఓపిడి) రక్త పరీక్షలు, (ఆర్ బి ఎస్,హెచ్ బి) పరీక్షలు, నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది, ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు, రక్తహీనత అపోషకాహార లోపం, వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ పరిశుభ్రత గురించి, అవగాహన కల్పించడం జరిగింది, ఇందులో భాగంగా, గ్రామ ప్రజలకు మరియు విద్యార్థులకు, యోగాసనములు నేర్పించడం జరిగింది, ఈ కార్యక్రమానికి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు (ఏఎంసి) డైరెక్టర్ పెద్ద గొల్ల అశోక్, అందోల్ మండల( ఎంపీఓ) సోమనారాయణ, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# పల్లెల్లో జోరుగా కల్తీ కల్లు విక్రయాలు

### ఈ కుత్రిమ కళ్ళును అరికట్టేది ఎవరు
### ఇలాంటి కృత్రిమ కళ్ళు తాగి కుటుంబంలో గొడవలు
### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :అందోల్ నియోజకవర్గం ఉమ్మడి పుల్కల్ మండలంలో, కల్తీ కళ్ళు మూడు పువ్వులు ఆరు కాయలుగా, విరాజిల్లుతుంది, అవును నిత్యం పంట పొలాల్లో పనిచేసే కూలీలు, అలాగే వ్యవసాయం చేస్తున్న రైతులు, పొద్దస్తమానం తమ పంట పొలాల్లో కష్టపడి, రాత్రిపూట నిద్ర అవశ్య కోసం, కొద్దిపాటి కళ్ళును సేవిస్తే రాత్రంతా నిద్ర పడుతుందని, అట్టి కల్లును సేవిస్తూటారు, అయితే కళ్ళు దుకాణం యజమానులు, కళ్ళు లో డైజోపామ్, క్లోరైడ్, మరియు గంజాయి, డ్రగ్స్ వంటి పదార్థాలను, కళ్ళు లో ఇలాంటి మత్తు పదార్థాలు కలపడం వల్ల, ఇలాంటి కళ్లును సేవించిన పలు గ్రామాల ప్రజలు, చాలామంది అనారోగ్యాల పాలై, చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి, చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి, అలాంటి కుటుంబాలు బిక్కుబిక్కుమంటు కాలం వెల్లదీస్తున్నారు, వారి కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి, ఇలాంటి మత్తుమందు కలిపిన కృత్రిమ కళ్ళు సేవించి, సామాన్య ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, వైద్య నిపుణులు చెబుతున్నరు, ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, కల్తీకల్లు విక్రయాలపై దాడులు నిర్వహించి, వారిపై కేసులు నమోదు చేయాలని, పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు, లేని ఎడల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు....

# తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు ప్రకటించిన తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్రఅధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి )** సెప్టెంబర్ 17 తీన్మార్ మల్లన్న పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సమావేశానికి హాజరై మద్దతు తెలిపిన బీసీ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.

ఈరోజు బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్ బ్యాంకెట్హాల్లో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొని తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. మొదటగా మేధావుల ఆశీర్వాదం తీసుకున్న తీన్మార్ మల్లన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ మేధావ బృందం బిజెపి పార్టీలో ఉన్న మేధావులు మరియు అనేకమంది ఉద్యమకారులు తమ తమ ప్రసంగంలో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి ఏకరు పెట్టడం జరిగింది స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా బీసీలకు బానిసలుగానే జెండాలు మోసేవారిగానే జై కొట్టే కార్యకర్తలు గాని ఉంచడం జరుగుతుందని అనేక మంది మేధావులు పేర్కొనడం జరిగింది. గ్రామస్థాయి నుండి సర్పంచ్ ఎమ్మెల్యే ఎంపీ స్థాయి వరకు కూడా అగ్రవర్ణాలే అధికారం అడ్డం పెట్టుకొని బీసీలకు ఏక మొత్తంగా అన్యాయం చేస్తూనే ఉన్నారు భూములు వాళ్ల దగ్గరే డబ్బులు వాళ్ళ దగ్గరే అన్ని విధాల విద్య ఉద్యోగం మరియు ఎక్కడ చూసినా వైద్యంలో కూడా పేదలు అన్యాలకు గురి కావడం జరుగుతుంది లక్షల్లో ఈ కార్పొరేట్ ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో పిట్టల రాలిపోతున్నారు అదేవిధంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని బహుజన సమాజం ఎదిరించాలని వాళ్లకు ఉన్న రిజర్వేషన్ ప్రకారం మనం వాళ్ళకు ఇస్తూనే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని అధికారమే ముఖ్యంగా పోరాటం చేద్దామని తెలంగాణ రాష్ట్రాన్ని హస్తగతం చేసుకొని అధికారం గెలిచి నిలిచి మనమే ముందుందామని మేధావులందరి పేర్కొనడం జరిగింది. బీసీలకు 56 శాతం ఉన్నను అన్ని అన్యాయం జరుగుతుందని



సహించలేని తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టడం సమంజసమే అని మరియు తీన్మార్ మల్లన్న పెట్టే రాజ్యాధికారం పార్టీకి అందరూ మద్దతు పలకడం చప్పట్ల ద్వారా జై కొట్టడం విశేషం. తీన్మార్ మల్లన్న పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొని జెండా ఆవిష్కరణ మరియు లోగోను ఆవిష్కరించడమే కాకుండా ఉద్యమ నాయకుడు బిసి ఆధ్యుడు నారగోని గౌడ్ ద్వారా ఈ పార్టీ యొక్క సిద్ధాంతాన్ని సభను ఉద్దేశించి చెప్పడం జరిగింది తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మొదటగా తన తండ్రి పాదాలకు నమస్కరిస్తూ అదేవిధంగా వేదికనలంకరించిన మేధావులు పెద్దలు అందరికీ పాదాభివందనం చేస్తూ పార్టీని ఆవిర్భవించినట్టు ప్రకటించడం జరిగింది. మేధావులు పెద్దలు మరియు పత్రికా విలేకరులు దాదాపుగా హైదరాబాద్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల నుండి కార్యకర్తలు అభిమానులు బీసీ నాయకులు సంఘాలు కుల సంఘాలు అందరూ పాల్గొనడం జరిగింది. 33 జిల్లాలు ప్రతి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న జేఏసీ యొక్క కన్వీనర్లు మరియు కార్యవర్గాలు పాల్గొని ఆవిర్భావ సభను విజయవంతం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించిన తర్వాత సుదీర్ఘంగా ప్రసంగించడం జరిగింది. బీసీల కోసం నేనున్నానని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరిని కలుపుకొని తెలంగాణ పేద ప్రజలకు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషిచేసి పోరాటం చేస్తానని ప్రమాణం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న కార్యవర్గాన్ని ప్రకటిస్తూ తీన్మార్ మల్లన్న అధ్యక్షుడిగాను ఉపాధ్యక్షులను మరియు వట్టి జానయ్య ప్రధాన కార్యదర్శి గాను కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆవిర్భావం ప్రకటన జరిగిన కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్, వికారాబాద్ అధ్యక్షులు శంకర్ యాదవ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింగరావు జేఏసీ చైర్మన్ అడ్వకేట్ రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, వికారాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షులు యాదగిరి యాదవ్, తాండూర్ సాయిలు యాదవ్, కంకల్ రమేష్ , శ్రీనివాస్, అశోక్, మల్లేష్, కృష్ణ రాజు, తీన్మార్ మల్లన్న టీం సుదర్శన్ , విజయ్, లలితా రాణి, విజయలక్ష్మి, అనేకమంది అభిమానులు కార్యకర్తలు పెద్దలు పాల్గొని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావం సభను విజయవంతం చేయడం జరిగింది

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి అరవింద్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల ఎస్,ఇటిక్యాల, గ్రామంలో, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఉదయం 9,గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో, జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి అరవింద్, ఆయన ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గత వారం రోజులుగా వర్షాలు అధికంగా పడుతుండడంతో, గ్రామంలోని మురికి కాలువలను, శుభ్రపరచి అదేవిధంగా వీధి దీపాలను, స్తంభాలకు పెట్టించామని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, గ్రామంలోని ప్రజలు అందరూ సహకరించి, తమ ఇళ్ళ ముందు చుట్టుపక్కల, నిరు నిలవకుండా, అలాగే తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా మనకు సీజనల్ వ్యాధులు రాకుండా అవకాశం ఉంటుందని, అన్నారు, ప్రజా ప్రభుత్వం ఇస్తున్నటువంటి, ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రోజు సందర్భంగా ప్రజా పాలన పార్టీ గ్రామ నాయకులు లేకపోవడం విడ్డూరం, ఈ కార్యక్రమంలో గ్రామ పారిశుద్ధ కార్మికులు, జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సూర్ రెడ్డి, గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.....

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com